ప్రజాశక్తి

ఆదివారం 18 ఆగస్టు 2024 | 8 పేజీలు | ఎన్‌టిఆర్ | కృష్ణా

వైద్యుల నిరసన ఉధృతం

ఆస్పత్రుల్లో నిలిచిన ఒపి సేవలు

విజయవాడలో

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్, కలెక్టరేట్ (కృష్ణా) : కోల్‌కతాలో వైద్య విద్యార్థినిపై అత్యాచారం, హత్య ఘటనను నిరసనగా శనివారం ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో నిరసనలు వెల్లువెత్తాయి. వైద్యులు, వైద్య విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆందోళనలు నిర్వహించారు. విజయవాడ ప్రభుత్వాస్పత్రిలోని జూనియర్ డాక్టర్లు ఒపిలు నిలిపివేసి ఆస్పత్రి ఎదుట ఆందోళన చేశారు. నగరంలోని నోరి ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాల విద్యార్థులు కూడా ఈ నిరసనలో జూనియర్ వైద్యురాలపై అత్యాచారం, అనంతరం హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని, వైద్యులకు కేంద్ర స్థాయిలో ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. అలాగే మచిలీపట్నంలోనూ వైద్య విద్యార్థులు మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపారు.

ఐఎంఎ ఆధ్వర్యంలో

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆసుపత్రుల్లో ఓపి సేవలను నిలిపివేశారు. నగరంలోని ప్రయివేటు ఆస్పత్రులన్నీ సాధారణ ఒపిలు నిలిపివేశాయి. అత్యవసర వైద్య సేవలను మాత్రం కొనసాగించారు. ఐఎంఎ విజయవాడ నగర శాఖ ఆధ్వర్యంలో నగరంలోని ఐఎంఎ హాల్ వద్ద వైద్యులు, వైద్య విద్యార్థులతో పెద్దఎత్తున ర్యాలీ జరిగింది. ర్యాలీ ఐఎంఎ హాల్ నుండి బీసెంటు రోడ్డు వరకు చేరుకుని, అక్కడ నుండి తిరిగి ఐఎంఎ హాల్‌కు చేరుకుంది. ఈ ర్యాలీలో వైద్యులు, వైద్య విద్యార్థులు ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో ఐఎంఎ మాజీ అధ్యక్షులు డాక్టర్ సమరం మాట్లాడుతూ జూనియర్ వైద్యురాలిపై సంఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిందన్నారు. వైద్యులు, వైద్య సిబ్బంది, జూనియర్ వైద్యులు నిరసన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ ప్రమోద్ చలసాని మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.

మచిలీపట్నంలో

ప్రమాదకర స్థితిలో వంతెనలు

- నిర్మాణంలో నాణ్యతలేమి
- కొత్తగా నిర్మించాల్సినవి 38
- అత్యవసర మరమ్మతులకు గుర్తైనవి 51

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

'అభివృద్ధి ఉత్పత్తుల గణనీయ పెరుగుదల గురించి మాట్లాడుతున్న ప్రభుత్వాలు వాటి రవాణాకు అనుగుణంగా ఆర్ అండ్‌బి రహదారులపై వంతెనల నిర్మాణంలో నాణ్యతకు తిలోదకాలిస్తున్నాయి. వంతెనల నిర్మాణంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయి. దీంతో డ్రెయిన్లు, కాలువలపై ఉన్న అత్యధిక వంతెనలు ప్రమాదకరంగా మారియి. భారీ వాహనాల బరువును, వేగాన్ని తట్టుకునే పరిస్థితి లేకుండా పోయింది. అత్యవసరంగా నిర్మించాల్సిన వంతెనలకు ప్రభుత్వాలు నిధులు విదల్చడం లేదు. ఆరేళ్లుగా ఏ వంతెన ఎప్పుడు కూలతుందో తెలియని పరిస్థితి నెలకొంది.

రవాణాకు ఊతం ఇచ్చే రహదారులపై కాలువలు, డ్రెయిన్లపై ఉన్న వంతెనలు ప్రమాకరంగా మారాయి. ఇప్పటికే జిల్లా కేంద్రమైన మచిలీపట్నం నుంచి మండల కేంద్రమైన మొవ్వకు వెళ్లే ఆర్ అండ్ బి రోడ్లపై రెండు ప్రాంతాల్లో వంతెనలు కూలిపోయాయి. చినముత్తేవి, కాజ వద్ద రెండు చోట్ల ఇనుప గడ్డర్లతో తాత్కాలిక వంతెనలు నిర్మించారు. 15 టన్నులకు మించిన సామర్థ్యంతో వాహనాలు వెళ్లడానికి అవకాశం లేదు. ఇటువంటివి జిల్లాలో మరో ఐదు ఉన్నాయి. పాత వంతెనలు కూలిన ఏడు చోట్ల శాశ్వత వంతెనలు నిర్మించాల్సి ఉంది. ఆర్‌అండ్‌బి రోడ్లపై మేజర్ బ్రిడ్జి ఒకటి, మైనర్ బ్రిడ్జిలు 30 కూలిపోయే దశకు చేరాయి. మొత్తం 38 వంతెనలు అత్యవసరంగా నిర్మించాల్సి ఉంది. దీనికిగాను రూ. 33.30 కోట్లు వ్యయం అవుతుందని అంచనా. వీటితోపాటు ఎనిమిది మేజర్ బ్రిడ్జిల మరమ్మతులకు రూ. 2.10 కోట్లు, 51 మైనర్ బ్రిడ్జిలకు రూ. 9.23 కోట్లు అవసరమవుతాయి.

వికసిత లక్ష్యాల్లో వంతెనలు నిర్మిస్తారా ?

వంతెనల నిర్మాణంపై ఆరేళ్ల నాడే ఆర్ అండ్ బి శాఖ నివేదికలు సిద్ధం చేసి ప్రభుత్వాలకు అందించింది. కానీ ప్రభుత్వాలు మాత్రం వాటిని పట్టించుకోలేదు. తాజాగా వికసిత ఆంధ్రప్రదేశ్ పేరుతో జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వాలు బృహత్ ప్రణాళికలను సిద్ధం చేస్తున్నాయి. జిల్లాలో వ్యవసాయం, పారిశ్రామిక, ఆక్వా, తదితర రంగాల్లో ఏటా 15 శాతం వృద్ధి సాధించాలని అధికారులు చెబుతున్నారు. ఆయా రంగాల్లో ఉత్పత్తులు ఆ మేరకు పెరగనున్నాయి. మరోపక్క పోర్టు, ఫిషింగ్ హార్బర్‌తోపాటు ఇతర ప్రభుత్వ, ప్రయివేటు భవన నిర్మాణాలు పెరిగాయి. దీంతో రోడ్లపై క్రమంగా రవాణా వాహనాల రద్దీ పెరుగుతోంది. ఈ క్రమంలో ఆర్ అండ్ రహదారులు, వాటిపై ఉన్న వంతెనలను ముందుగా రవాణాకు సిద్ధంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం నిధులు విడుదల చేయాల్సి ఉంది.

31లోగా జిల్లా ప్రగతికి ప్రణాళికలు

వికసిత్ ఆంధ్రా వర్క్‌షాపులో కలెక్టర్ సృజన ఆదేశం

ప్రజాశక్తి-విజయవాడ : రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతలు, ముఖ్యమంత్రి మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లా దార్శనికత-కార్యాచరణ ప్రణాళిక (2024-29) రూపకల్పనకు ప్రతి శాఖా ప్రగతికి సంబంధించి స్పష్టమైన ఆలోచనలతో ప్రణాళికను రూపొందించి ఈనెల 31లోగా సీపీవో కార్యాలయానికి అందజేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.సజన సూచించారు. శుక్రవారం నగరంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో వికసిత్ ఆంధ్రా-2047కు సంబంధించి తక్షణ కర్తవ్యంగా జిల్లా దార్శనికత-కార్యాచరణ ప్రణాళిక (2024-29) రూపకల్పనకు తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ సజన నేతత్వంలో అన్ని శాఖల అధికారులకు వర్క్‌షాప్ జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏ చిన్న పని చేయడానికైనా సరైన దార్శనికత, ప్రణాళిక ఉంటేనే ఆ పని విజయవంతమవుతుందన్నారు. అదే విధంగా వివిధ శాఖలు వచ్చే అయిదేళ్లలో గణనీయ పురోగతి సాధించేందుకు అనుసరించే ప్రణాళికను రూపొందించేందుకు చిత్తశుద్ధితో, నిబద్ధతతో కషిచేయాలని సూచించారు. ప్రతి శాఖా తమ భాగస్వామ్య పక్షాలతో నాణ్యమైన సంప్రదింపులు జరిపి, కీలక అంశాలను నమోదు చేయాలన్నారు. ఆయా శాఖల అధికారులు పటిష్ట సమన్వయం, భాగస్వామ్యంతో తమ శాఖలకు చెందిన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలన్నారు. పేదరిక నిర్మూలనబీ సాంఘిక, భౌతిక మౌలిక వసతుల అభివద్ధిబీ జీవన సౌలభ్యం, పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాల పెంపు, అత్యంత నాణ్యమైన సేవలు, టెక్ అనుసంధాన ఆరోగ్య సంరక్షణ, డిజిటల్ గవర్నెన్స్ తదితర అంశాలకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తున్నందున వీటిని దష్టిలో ఉంచుకోవాలన్నారు. ఏటా 15 శాతం వద్ధి లక్ష్యానికి అనుగుణంగా శాఖల వారీగా వద్ధి చోదక శక్తులను గుర్తించాలని, నిపుణులు, ముఖ్య సంస్థల సలహాలు, సూచనలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. జిల్లా సమగ్రాభివద్ధి తద్వారా రాష్ట్రం, దేశ సమగ్రాభివద్ధిలో అధికారులు కీలక భాగస్వాములు కావాలని కలెక్టర్ సజన ఈ సందర్భంగా సూచించారు.జిల్లా ప్రణాళిక రూపకల్పనకు సంబంధించి నోడల్ అధికారులుగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న సీపీవో వై.శ్రీలత, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, జిల్లా పరిశ్రమల అధికారి ఎ.సుధాకర్, జిల్లా ఉద్యాన అధికారి పి.బాలాజీ కుమార్ తమకు కేటాయించిన శాఖలకు సంబంధించి జిల్లా అధికారులకు దిశానిర్దేశం చేశారు. 2024-29 కాలానికి గాను వద్ధి, స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి (జీఎస్‌డీపీ) పరంగా సాధించాల్సిన లక్ష్యాలు, స్థూల జిల్లా దేశీయోత్పత్తి (జిడిపి), తలసరి ఆదాయం, జిల్లా ఆర్థిక స్వరూపం, శాఖల వారీగా బలాలు తదితరాలను వివరిస్తూ సరైన విధంగా కార్యాచరణ ప్రణాళిక రూపకల్పనకు సూచనలు చేశారు. సమావేశంలో పౌర సరఫరాల డీఎం జి.వెంకటేశ్వర్లు, సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి. మహేశ్వరరావు, కేఆర్ ఆర్సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఇ.కిరణ్మయి, డ్వామా పీడీ జె.సునీత, ఐసీడీఎస్ పీడీ జి.ఉమాదేవి, విజయవాడ నగర పాలకసంస్థ అదనపు కమిషనర్ కేవీ సత్యవతి, డీఎంహెచ్‌ఓ డా. ఎం.సుహాసిని, డీఈవో యు.వి.సుబ్బారావు, డీపీవో ఎన్వీ శివ ప్రసాద్ యాదవ్, తదితర అధికారులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ సృజన

కిడ్నీ వ్యాధి బాధితుల సమస్యలపై

24న ఎ.కొండూరులో ధర్నా

- సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ

ప్రజాశక్తి - ఎ.కొండూరు : మండలంలో కిడ్నీ వ్యాధిగ్రస్తుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 24న ఎ.కొండూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ తెలిపారు. సిపిఎం మండల కమిటీ సమావేశం శనివారం ఎ.కొండూరు సుందరయ్య భవన్లో జరిగింది. సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎ.కొండూరు మండలంలో కిడ్నీ వ్యాధి చాప కింద నీరులాగా విస్తరిస్తోందన్నారు. వ్యాధి బారిన పడి వందలాది మంది చనిపోతున్నారన్నారు. వ్యాధి నివారణకు బాధితులు లక్షలాది రూపాయలు అప్పులు చేసి వైద్యం చేయించుకొని అయిన కాడికి భూములు అమ్ముకొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యాధిని అరికట్టటానికి చర్యలు తీసుకోవాలని, ఈ ప్రాంతంలో కిడ్నీ హాస్పిటల్ నిర్మించాలని, శుద్ధి చేసిన కష్ణా జలాలను కుళాయిల ద్వారా ఇంటింటికీ అందించాలని డిమాండ్ చేశారు. అప్పటివరకు తాత్కాలికంగా ట్యాంకుల ద్వారా ప్రతిరోరజూ కృష్ణా జలాలు అందించాలని, క్రియాటిన్ రెండు శాతం దాటిన వారందరికీ నెలకు రూ.5 వేలు పెన్షన్ ఇవ్వాలని, డయాలసిస్ పేషెంట్లకు రూ.15 వేలు పెన్షన్ ఇవ్వాలని, కిడ్నీ

(మిగతా 2లో)

మీడియాతో మాట్లాడుతున్న సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ

అన్న క్యాంటీన్లపై నిరంతర పర్యవేక్షణ

విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశం

ప్రజాశక్తి-విజయవాడ

అన్న క్యాంటీన్లను నిరంతరం పర్యవేక్షిస్తుండాలని, ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూసుకోవాలని నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. విజయవాడ నగర పాలక సంస్థ సిబ్బందితో ఆయన శనివారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. నగరంలో ఏర్పాటు చేసిన 11 అన్న క్యాంటీన్లను నిరంతరం 11 మంది నోడల్ అధికారులు, 11 మంది పరిశీలనా అధికారులు పర్యవేక్షిస్తుండాలని కోరారు. అన్న క్యాంటీన్లో ఎటువంటి సమస్య ఎదురైనా వెంటనే సంబంధిత శాఖలకు తెలియపరచాలని కోరారు. సమస్య తెలిపిన వెంటనే ఆ సమస్యను సంబంధిత శాఖధిపతులు 15 నిమిషాల్లో పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతిరోజు ఉదయం పరిశీలన అధికారులు ఆహారంలో నాణ్యత, ఇస్తున్న టోకెన్లు, క్యాంటీన్లో ప్రజలకు కల్పించిన సదుపాయాలలో సమస్యలు ఏవైనా గమనిస్తే వెంటనే తెలియపరచాలని అన్నారు.

దేశంలో భూస్వామ్య వ్యవస్థ లేదు : రఘు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

దేశంలో భూస్వామ్య వ్యవస్థ లేదని, పెట్టుబడిదారీ వ్యవస్థ మాత్రమే ఉందని అందువల్లే సోషలిస్టు విప్లవం కోసం కలిసి వచ్చేవారికి తోడు అవుతానని, సిపిఎం బహిష్కృత నేత ఆర్.రఘు తెలిపారు. శనివారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో ఫ్యూడల్ వ్యవసాయం ఉందా, పెట్టుబడిదారీ వ్యవసాయం ఉందా ఈ రెండింటికీ తేడా ఏమిటి అనే అంశంపై అన్ని వామపక్షాల్లో గందరగోళం ఉందని విమర్శించారు. కనబడని వర్గ శత్రువు చుట్టూ పోరాటాలు తిప్పి వారి రాజకీయ ప్రతినిధులైన పార్టీలతో పొత్తులు కుదుర్చుకుంటున్నారన్నారు.

బస్సు ఢీకొని యువకుడి దుర్మరణం

ప్రజాశక్తి - కంకిపాడు

కృష్ణాజిల్లా కంకిపాడు మండలం ఈడుపుగల్లు నారాయణ కళాశాల వద్ద బందరు రోడ్డుపై ఆర్‌టిసి బస్సు ఢీకొని యువకుడు మృతిచెందిన సంఘటన శనివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈడుపుగల్లు బిసి కాలనీకి చెందిన షేక్ బాజీ (24) కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. శనివారం బైక్‌పై వెళుతుండగా ఆర్‌టిసి బస్సు ఢీకొని అక్కడికక్కడే మరణించాడు. కంకిపాడు ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కిడ్నీ వ్యాధి బాధితుల సమస్యలపై 24న ఎ.కొండూరులో ధర్నా

(మొదటి పేజీ తరువాయి)

రోగులకు అన్ని రకాల మందులు ఇవ్వాలని, కొత్తగా డయాలసిస్ చేయించుకుంటున్న వారికీ వెంటనే పెన్షన్ ఇవ్వాలని కోరారు. కిడ్నీ వ్యాధితో మరణించిన కుటుంబాలకు ఎకరం భూమి, మట్టి ఖర్చులకు రూ.25 వేలు ఇవ్వాలని, వ్యాధిగ్రస్తులందరికీ పౌష్టికాహారం ఇవ్వాలని, విష జ్వరాల నుండి ప్రజలను కాపాడేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీటి సాధనకు ఈనెల 24న తహశీల్దారు కార్యాలయం ముందు పెద్దఎత్తున ధర్నా నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. మీడియా సమావేశంలో సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.నాగేంద్ర ప్రసాద్, ఎ.కొండూరు మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరావు, పి.ఆనందరావు, ఎస్.రామకష్ణారెడ్డి, బి.వెంకటేశ్వరావు, ఎస్.వెంకటేశ్వరావు, వి.నాగరాజు, జ్ఞానరత్నం, ఎ.రవి తదితరులు పాల్గొన్నారు.

పవిత్ర సంగమం ప్రాంతాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ డాక్టర్ జి.సృజన

ఆద్యాత్మిక క్షేత్రంగా పవిత్ర సంగమం

కలెక్టర్ డాక్టర్ జి.సృజన వెల్లడి

ప్రజాశక్తి- ఇబ్రహీంపట్నం : ఆద్యాత్మిక పుణ్యక్షేత్రంగా పవిత్ర సంగమం ప్రాంతాన్ని తీర్చిదిద్దుతామని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన తెలిపారు. కష్ణా, గోదావరిలకు నిత్య నవ హారతులను ఇచ్చేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లను శనివారం ఆమె సంబంధిత శాఖల అధికారులతో కలిసి పవిత్ర సంగమం ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పవిత్ర సంగమం వద్ద నవ హారతుల కార్యక్రమాన్ని పునరుద్ధరించాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచన అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇందుకుగాను అన్ని శాఖల సహకారం తీసుకుంటున్నామన్నారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారి దేవస్థానం ఆలయ అధికారులు, ఇరిగేషన్, సిఆర్‌డిఎ, ఆర్ అండ్ బి, ట్రాన్స్‌కో, పోలీస్ తదితర శాఖల అధికారుల సమన్వయంతో అభివద్ధి పనులను దసరా నాటికి పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఇబ్రహీంపట్నం నుండి పవిత్ర సంగమం వరకు సుమారు 1.7 కిలో మీటర్ల మేర ప్రధాన రహదారిని అభివద్ధి చేయడంతోపాటు భవిష్యత్‌లో రోడ్డు దెబ్బతినకుండా కాల్వగట్లను పటిష్టం చేయాల్సిన అవసరం ఉందన్నారు. పారిశుధ్యం, యాత్రికుల భద్రత వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. పవిత్ర సంగమం ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్ది రాష్ట్రంలోనే కాక ఇతర రాష్ట్రాల నుంచి కూడా ప్రజలు ఇక్కడికి వచ్చే విధంగా అభివద్ధి చేస్తామన్నారు. కలెక్టర్ వెంట జాయింట్ కలెక్టర్ నిధి మీనా, ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కష్ణారావు, దుర్గగుడి ఎఇ ఎల్.రమ, కొండపల్లి మునిసిపల్ కమిషనర్ బి.రమ్యకీర్తన, సిఆర్‌డిఎ సిఇ శివప్రసాద్‌రాజు, ఎపి టూరిజం జియం పి.నాగేశ్వరరావు, ఇబ్రహీంపట్నం తహాశీల్దారు వై.వెంకటేశ్వర్లు, యంపిడివో రామకష్ణ నాయక్, ఏపిసిపిడిసిఎల్ ఇఇ జి.బి.శ్రీనివాసరావు, ఆర్‌అండ్‌బి ఎస్ఇ వి.కె.విజయశ్రీ, మత్స్యశాఖ జిల్లా అధికారి వి.పెద్దిబాబు, మత్స్య శాఖ ఎఫ్‌డిఆర్ పి.అలేఖ్య, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

CHANGE OF NAME

I, BHATLAPENUMARTHY RANGANADH ALIAS Bhatlapenumarthy Ranganadham S/o. B.G K Murthy, D.No.7-781/6, Flat No.203, Tirumala Castle Apartment, Mohana Gardens , Near PVP Siddhartha Engineering College, Kanuru, Vijayawada (Rural) Krishna District, Andhra Pradesh Changing My Name as **BHATLAPENUMARTHY RANGANADHAM** (Old Name) to **BHATLAPENUMARTHY RANGANADH** (NEW NAME) Hence forth Iam being called as **BHATLAPENUMARTHY RANGANADH** (NEW NAME) for all purposes.

CHANGE OF NAME

I, PULIVARTHI PUSHPALATHA (Old Name), W/o NUTHALAPATI BHASKARA RAO, resident of Flat No-409. Indira Enclave Apartments, Ayodhya Nagar, Vijayawada - 520003, A.P. have changed my name as NUTHALAPATI LATHA (New name) W/o NUTHALAPATI BHASKARA RAO, Hereafter my name is known as NUTHALAPATI LATHA (New Name), W/o NUTHALAPATI BHASKARA RAO.

డిటిసికి వినతిపత్రం అందజేస్తున్న కాశీనాథ్, రూబెన్ తదితరులు

ఆటో కార్మికులపె ట్రాఫిక్ సిగ్నల్స్ కేసులు ఎత్తేయాలి

డిటిసికి సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ నేతల వినతి

ప్రజాశక్తి - విజయవాడ : ఆటో కార్మికులపై ట్రాఫిక్ సిగ్నల్స్ కేసులు ఎత్తివేయడంతో పాటు జీఓ నెంబర్ 21ను రద్దు చేయాలని సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్ కోరారు. ఈ మేరకు డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ (డిటిసి) పురేంద్రను సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ నేతలతో కలిసి కాశీనాథ్ శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాశీనాథ్ మాట్లాడుతూ ఆటో కార్మికులపై పెట్టిన ట్రాఫిక్ సిగ్నల్స్ కేసులను ఎత్తివేయకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. నగరంలో ట్రాఫిక్ సిగ్నల్స్ నిర్వహణ ఆర్‌టిఒ అధికారులకు అప్పగించడంతో సిగ్నల్స్‌ను ఉదయం 6 గంటలకే ప్రారంభిస్తున్నారని తెలిపారు. ఆ సమయంలో ట్రాఫిక్ కానిస్టేబుళ్లు కూడా ఉండటం లేదన్నారు. సహజంగా ఆటో కార్మికులు సిగ్నల్ జంప్ చేయడం జరుగుతుందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఆటో కార్మికులపై సిగ్నల్స్‌ను జంప్ చేశారనే వంకతో ఆటోమేటిక్‌గా వారిపై కేసులు నమోదవుతున్నాయని తెలిపారు. కేసుల పేరుతో ఆటో కార్మికులపై వేలాది రూపాయలు జరిమానా పడుతోందన్నారు. గతంలో పోలీసు వారు నిర్వహించిన సందర్భంలో ఉదయం 10 గంటల తరువాత ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రారంభమయ్యేవన్నారు. ఈవిషయం తెలియక ఉదయాన్నే ఆటో నడుపుకునే కార్మికులు సిగ్నల్ జంప్ చేసి కేసుల పాలవుతున్నారన్నారు. దీనివల్ల ఆటోల్లో స్కూళ్లకు వెళ్లే విద్యార్థులు, ఉదయాన్నే పనులకు వెళ్లే ఇతర కార్మికులు కూడా సమయానికి వెళ్లలేని పరిస్థితి ఏర్పడుతోందన్నారు. మరోపక్క వేల రూపాయల్లో జరిమానాలు ఉండటంతో ఆటో కార్మికుల జీవనోపాధిపై దెబ్బపడుతోందన్నారు. వీటి వసూళ్ల కోసం పోలీసుల వేధింపులకు కార్మికులు గురి కావాల్సి వస్తోందని వివరించారు. ఇప్పటికైనా అధికారులు పునరాలోచించి నగరంలో సిగ్నల్స్ నిర్వహణ గతంలో మాదిరిగానే పోలీసువారే నిర్వహించేలా చూడాలని కోరారు. లేకపోతే ఉదయం 10 గంటల తర్వాత సిగ్నల్స్ ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జివో 21 పేరుతో ఆటో డ్రైవర్లపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన డిటిసి... సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీనిచ్చినట్లు యూనియన్ నేతలు తెలిపారు. డిటిసిని కలిసిన వారిలో సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియ) నగర నాయకులు ఎన్.రాఘవ, పైడిరాజు, శంకర్ తదితరలు ఉన్నారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన తెలంగాణా రాష్ట్రం, వరంగల్ అర్బన్, హన్మకొండ, పాలమూరు గ్రిల్ హెూటల్ దగ్గర, టీచర్స్ కాలనీ, జి.ఆర్. స్కేర్ అపార్టుమెంటు, ఫ్లాట్ నెం. 402రు కాపురస్తులు తుమ్మల వెంకటేశ్వరరావు గారి భార్య తుమ్మల కృష్ణవేణి అనువారు నాకు ఇచ్చిన సమాచారం మేరకు యావన్మందికి తెలియ చేయునది. ఏమనగా

నా క్లయింటు యన్.టి.ఆర్.జిల్లా, ఇబ్రహీంపట్నం స.రి వారి ఇలాకా, గొల్లపూడి గ్రామ రీ సర్వే నెం. 204/3లో డోర్ నెం.22-17/1రు సమీపమున గల ప్లాట్ నెం. 15రు దాఖలా చ.గ. 337.77లుగా గల ఖాళీ నివేశన స్థలమును చందన బేబి సరోజినిగారు వుయ్యూరు సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో తమ వయస్సు సహకరించక తన మనమరాలు అయిన కోడేబోయిన వెంకటరమణ గారి భార్య కోడేబోయిన తులసి విజయలక్ష్మి పేరున అటెస్టేడ్ స్పెషల్ పవర్ ఆఫ్ అటార్నీ దస్తావేజు వ్రాయించి దస్తావేజు నెం. 11359/2024రుగా నా క్లయింటు అయిన తుమ్మల కృష్ణవేణిగారికి ది.18-07-2024వ తేదీన రిజిష్టరు చేసి యున్నారు. కావున దీని మీద ఎవరికైన అభ్యంతరములు వున్న యెడల ఈ ప్రకటన వెలువడిన 7 (వారం) రోజులలో మీ అభ్యంతరములు తెలియ చేయవలెను. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింట్ బాధ్యురాలు కాదు.

వుయ్యూరు
ది.17-08-2024

టి.చంటిబాబు
అడ్వకేట్ అండ్ నోటరీ
కాటూరు రోడ్డు ఉయ్యూరు.
కృష్ణాజిల్లా.
సెల్ నెం. **9393534130**

IN THE COURT OF THE PRL. DISTRICT JUDGE:: GUNTUR
T.O.P. 1463 /2022

BETWEEN:
Smt. Pachava Subba Rathnam and others ... Petitioners
And
M/s.Santhi Housing Plots Owners Welfare Association, Rep.by its Secretary Smt.R. Suhasini and others ...Respondents
TO,
R49) Thalluri Sekhar, S/o. Vishnu vara Prasad, R/o. Door No. 54-18-12, Plot No. 84, 4th line, LIC colony, Opp Government I.T.I, Vijayawada.

పై నెంబరు ట్రాన్స్ఫర్ పిటిషన్ను పిటీషన్‌రు/వాదులు, రెస్పాండెంట్లు/ప్రతివాదులు పై కోర్టు లో దాఖలు చెయ్యగా, సదరు కోర్టు వారు పై పిటిషన్ విషయములు తెలియజేయుట కొరకు మీకు నోటిసులును పేపర్ పబ్లికేషన్ ద్వారా మీ నోటిసు నిమిత్తం ది.02-09-2024 కి వాయిదా వేసినారు. కనుకమీరు ది. 02-09-2024 తేదీ నాడు ఉ.గం. 10.30 నిమిషములు నుండి పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ ప్లీడర్ గారి ద్వారా గాని హాజరు అయి మీకు గల ఆక్షేపణలను తెలుపుకో వలసినది. లేని ఎడల మీ పరోక్షమున పై నెంబరు కేసు తీర్మానించబడునని ఇందు మూలంగా మీకు తెలియజేయటమైనది.

వాయిదా తేదీ.02-09-2024

గాదంశెట్టి రామకృష్ణ,
పిటీషనర్లు తరుపు న్యాయవాది,
మంగళగిరి.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్), మచిలీపట్నం వారి కోర్టు సముఖమునకు
O.S. No. 35 of 2024

Between :
అరికెపూడి రామ శాస్త్రి ...వాది
మరియు
సావంత్ రాజన్ & another ... ప్రతివాదులు
టు : ప్రతివాదులు : 1 & 2
1. సావంత్ రాజన్, తండ్రి: యువరాజు
2. సావంత్ గురురాజ్, తండ్రి: యవరాజు
(Both are r/o #19-181A, మునసబు వీధి, బేతవోలు, గుడివాడ, కృష్ణాజిల్లా.)

పై నెంబరు దావాలో పలుసార్లు దావా సమన్లు పంపినప్పటికీ మీరు ఇరువురున్ను పుచ్చుకోనందున, మీరు ఇరువురున్ను ది. 30-08-2024 వ తేదీ ఉదయం గం.10-30 ని.లకు పై కోర్టువారి ఎదుట స్వయముగా గాని, ప్లీడర్ గారి ద్వారా గానీ హాజరయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల పై కోర్టువారు మీ పై పరోక్ష యుత్తర్వులు జారీ చేయుదురని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది : 30-8-2024

మచిలీపట్నం
ది.17-08-2024

జి.వి.ఎల్.నరసింహారావు
వాది తరఫు న్యాయవాది
సెల్ నెం : **98489 36399**

ప్రకటన
మహారాజశ్రీ తిరువూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇ.పి.నెం.47/2023 ఇన్ ఓ.యస్ నెం. 28/2022

దూపకుంట్ల జ్వాలా నరసింహారావు ... డిహెచ్‌ఆర్
మరియు
రాజమహేంద్రవరపు వినయ్
గరికపాటి వాసంతి ..... జె.డిఆర్స్

2వ జె.డిఆర్ - గరికపాటి వాసంతి, తండ్రి రాజమహేంద్రవరపు ప్రసాద్, వైఫ్ ఆఫ్ ఫణీంద్ర, హిందువు, వయస్సు 30 సం.లు గృహిణీ, డోర్ నెం.11-30, ద్వారకానగర్, కనకదుర్గ గుడి దగ్గర, ఏ-కొండూరు రోడ్డు, విస్సన్నపేట, విస్సన్నపేట మండలం, యన్ టి ఆర్ జిల్లా. తిరువూరు జె.సి.జె.సి.

పై నెంబరు గల ఇ.పి.లో నోటీసు అమలు జరుగు నిమిత్తం ఎన్నిమార్లు బేటా చెల్లించినను 2వ జె.డిఆర్కు నోటీసు అమలు జరిగియుండలేదు. కావున శ్రీ కోర్టు వారు 2వ జె.డిఆర్కు నోటీసు పత్రికా ముఖంగా ప్రచురణ జరిపించుట ద్వారా అమలు జరుపుటకు ఉత్తర్వులు దయచేయించియున్నారు. కావున 2వ జె.డిఆర్ ది.30-8-2024వ తేదీన ఉదయం 10-30 నిమిషాలకు తాను స్వయంగా గానీ, అడ్వకేట్ గారి ద్వారా గానీ, హాజరై కోర్టు వారికి తన సంజాయిషీని తెలుపుకొనవలసియున్నది. వాయిదా రోజున 2వ జె.డిఆర్ కోర్టుకు రానియెడల శ్రీ కోర్టు వారు 2వ జె.డిఆర్ను ఎక్సార్టీ చేసి తన పరోక్షమందు ఇ.పి.ని తీర్మానించెదరని శ్రీ కోర్టు వారి సంజాయిషీ పొంది పత్రికా ముఖంగా ప్రచురణ చేయించడమైనది.

(కోర్టు వారి అనుమతితో)
వాయిదా ది. 30-8-2024
తిరువూరు
ది. 17-8-2024

దారా మాధవరావు
అడ్వకేట్
తిరువూరు, యన్.టి.ఆర్ జిల్లా
సెల్. 9985108925

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండలం పరిధిలోని సూరపునేనివారిపాలెంలో జై వాహిని ఫౌండేషన్ ఫౌండర్ ఈపూరి జయప్రద ఆధ్వర్యంలో ఎంపీపీ స్కూల్ పిల్లలకు నోటుబుక్స్, పెన్నులు, పెన్సిల్లు, ఎరేజర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జయప్రద మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల పిల్లలకు చేయూత అందించడమే ఈ పౌండేషన్ లక్ష్యమని, రానున్న కాలాల్లో మరింతగా పిల్లలకు విద్య వైద్య ఆరోగ్యం మీద ప్రత్యేక శ్రద్ధ చూపుతామని అన్నారు. చిన్న పిల్లలకు అనాధ పిల్లలకు తోడుగా నిలబడతామనన్నారు. సూరపనేనివారిపాలెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు భోకినాల కష్ణ, ఈపూరి వెంకటేశ్వరరావు, కుంపటి కోటేశ్వరరావు ఈపూరి జోషి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

వసతి గృహ అధికారులతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ

ఎంఎంటిఎస్‌తో మొబైల్ ఫోన్ల రికవరీ : ఎస్‌పి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : సెల్ ఫోన్ పోగొట్టుకున్న ప్రజలు ఇంటి వద్దనే కూర్చొని 9490617573 వాట్సాప్ నెంబం కి హాయ్ లేదా హెల్ప్ అని మెసేజ్ పెట్టి మొబైల్ ఫోన్ కు సంబంధించిన వివరాలు పంపితే పోగొట్టుకున్న మొబైల్‌ని రికవరీ చేస్తామని జిల్లా ఎస్పీ ఆర్ .గంగాధ రరావు పేర్కొన్నారు. పోగొట్టుకున్న, చోరీకి గురైన ఫోన్లను సుమారు 45 లక్షల విలువైన 390 మొబైల్ ఫోన్స్ ను ఎంఎంటిఎస్ ద్వారా అతి తక్కువ కాలంలో రికవరీ చేసి శనివారం జిల్లా ఎస్పీ స్వయంగా బాధితు లకు అందించారు. ఈసందర్భంగా నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఈ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఇటీవల కాలంలో మొబైల్ ఫోన్ల మిస్సింగ్ కేసులు ఎక్కువైనందున పోగొట్టుకున్న మొబైల్స్ ను బాధితులకు అందజేసే నిమిత్తం జిల్లా ఎస్పీ ప్రత్యేక పర్యవేక్షణలో ఐటీ కోర్ సిబ్బంది, సి సి ఎస్ సిబ్బందితో కలిసి ప్రత్యేక బందాలను ఏర్పాటు చేసి ఒక ప్రత్యేక" మిస్సింగ్ మొబైల్ ట్రాకింగ్ సిస్టం 'ఎంఎంటిఎస్' అనే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా మిస్సింగ్ మొబైల్ ఫోన్లను గుర్తించి రికవరీ చేస్తున్నట్లు తెలిపారు..ఈ కార్యక్రమంలో సిసిఎస్ డిఎస్‌పి సుభాష్, ఇన్స్పెక్టర్స్ మోజెస్ , రమణమ్మ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రికవరి చేసిన మొబైల్ ఫోన్‌లు

వసతి గృహాల అభివృద్ధికి కృషి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-అవనిగడ్డ : ప్రభుత్వ వసతి గృహాల అభివద్ధికి కృషి చేస్తామని ఆవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ తెలిపారు. శనివారం అవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద ప్రభుత్వ వసతి గృహాల సంక్షేమ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా సంక్షేమ శాఖ అధికారి జి రమేష్ విచ్చేయగా వసతి గృహాల్లో విద్యార్థుల వసతులపై చర్చించారు. సమావేశంలో అవనిగడ్డ సహాయ సంక్షేమ అధికారిని ఏ దివ్య, అధికారులు పాల్గొన్నారు.

రైతులకు 'పొలంబడి' ప్రయోజనకరం : ఎఒ

ప్రజాశక్తి ఘంటసాల : రైతులకు ప్రయోజనకరంగా 'పొలంబడి' కార్యక్రమం ఉపయోగపడుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి కె.మురళీకష్ణ అన్నారు. శనివారం మండల పరిధిలోని శ్రీకాకుళం గ్రామంలో పొలం బడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా రైతులకు మంచి వ్యవసాయ సాగు పద్ధతులపై శిక్షణ ఇస్తామని, విత్తనం ఎంపిక నుంచి విక్రయం వరకూ శాస్త్రీయ పంట సాగు పద్ధతులపై అవగాహన కల్పిస్తామన్నారు. కేవలం అవసరం మేరకు మాత్రమే ఎరువులు. పురుగు మందులు వాడుతూ, పర్యావరణాన్ని పరిరక్షిస్తూ తక్కువ పెట్టుబడితో నాణ్యమైన పంటలను పండించి రైతుకు నికర ఆదాయాన్ని పెంచే దిశగా రైతులకు దిశా నిర్దేశం చేస్తామన్నారు. రైతులు వ్యవసాయంలో ఎరువులు, పురుగు మందుల వాడకాన్ని తగ్గించి, సేంద్రీయ సాగు పద్ధతులపై దష్టి సారించాల్సిన అవసరం ఉందని ఎంపిటిసి సభ్యులు తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా) తెలిపారు. ప్రతీ రైతు తాను పండించే పంట పట్ల స్వయం నిర్ణయాధికారం తీసుకునేలా వ్యవసాయ విజ్ఞానాన్ని పెంపొందిం చుకోవాలన్నారు. ప్రభుత్వం అందించే పథకాల పట్ల అవగాహన పెంచుకొని అర్హులైన యెడల గరిష్ట స్థాయిలో వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమం ద్వారా శిక్షణ పొందిన రైతులు మరింత మంది రైతులకు వ్యవసాయ విజ్ఞానాన్ని పెంచాలని సర్పంచ్ ముప్పనేని రవి ప్రసాద్ సూచించారు. ఈ కార్యక్రమంలో విఏఏ దయానా, సుగ్గున పవన్ కుమార్ రైతులు పాల్గొన్నారు.

మినీ గోకులాల నిర్మాణానికి సబ్సిడీ

ప్రజాశక్తి-చల్లపల్లి : రాష్ట్ర ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మినీ గోకులాల నిర్మాణానికి సబ్సిడీ ఇస్తున్నట్లు చల్లపల్లి మండల పశు వైద్యాధికారి డాక్టర్ మనోజ్ శనివారం తెలిపారు. రెండు పశువుల గోకులానికి రూ.1,03,500 సబ్సిడీ, నాలుగు పశువుల గోకులానికి రూ.1,66,500 సబ్సిడీ, ఆరు పశువుల గోకులానికి రూ. 2,07,000 సబ్సిడీ లభిస్తుందన్నారు. దీంతోపాటు గొర్రెలు, మేకలు, కోళ్ల షెడ్లకు కూడా సబ్సిడీ లభిస్తుందని తెలిపారు.

ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి గూడూరు : గూడూరు మండలం తరకటూరు పంచాయతీ శివారు మాకువాని పాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన గంగానమ్మ గుడి ప్రతిష్ట కార్యక్రమంలో పెడన నియోజకవర్గం శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గూడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతన స్వామి, నాయకులు, శయన సోమయ్య,ఎన్ ఏ బేగ్,కాట్రగడ్డ సత్య నారాయణ, రత్న బాబు, కష్ణ పాల్గొన్నారు.

20 నుంచి ఆధార్ నమోదు కేంద్రాల ఏర్పాటు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ఈనెల 20 నుంచి 24 వరకు ఆధార్ నమోదు ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీవో డి కష్ణవేణి తెలిపారు. ఈ క్యాంపులను మండలం లోని అంగన్వాడీలు, స్కూళ్లు, కాలేజీలు, సచివాలయాల సెంటర్లలో నిర్వహిస్తారని తెలిపారు. కొత్తగా ఆధార్ కార్డు నమోదు, ఐదేళ్లు దాటిన పిల్లలకు బయోమెట్రిక్ అప్‌డేట్, ఆధార్ కార్డు పొంది పదేళ్లు పూర్తయిన వారికి బయోమెట్రిక్ అప్‌డేట్, పేరు, చిరునామా, మొబైల్ నంబర్ మార్పు వంటి సేవలను అందించనున్నట్లు పేర్కొంది. **ప్రజాశక్తి ఘంటసాల :** ఈ నెల 20 నుంచి 24 వరకు ఘంటసాల మండలంలో ఆధార్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నట్లు ఘంటసాల ఎంపిడివో టి.అనూహ్య అన్నారు. ఘంటసాల మండల పరిషత్ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ ఘంటసాల మండలంలోని 13 గ్రామ సచివాలయాల్లో 20వ తేదీ నుంచి 24వ తేదీ వరకు ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 20న శ్రీకాకుళం, 21న తెలుగురావుపాలెం, అచ్చెంపాలెం, చిట్టూర్పు, దేవరకోట, దాలిపర్రు, 22న చినకళ్లేపల్లి, వేములపల్లి, కొడాలి, ఘంటసాలపాలెం, తాడేపల్లి, కొత్తపల్లి 23న పాపవినాశనం, గోగినేనిపాలెం ప్రజలకు, యండకుదురు, పూషడం, మల్లాయి చిట్టూరు, లంకపల్లి 24న మల్లంపల్లి, వి.రుద్రవరం, చిలకలపూడి, ఘంటసాల1, ఘంటసాల 2 సచివాలయాల పరిధిలోని ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు క్యాంపులు నిర్వహిస్తారని తెలిపారు.

నేరాల నియంత్రణకు చర్యలు : డిఎస్‌పి

మాట్లాడుతున్న డిఎస్‌పి చలసాని శ్రీనివాసరావు

ప్రజాశక్తి-గన్నవరం/ఉంగుటూరు : నేరాల నియంత్ర ణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని గన్నవరం డిఎస్పి చలసాని శ్రీనివాసరావు పోలీస్ అధికారులను ఆదేశించారు. హనుమాన్ జంక్షన్ సర్కిల్ పరిధిలోని ఎస్ఐలకు నేర సమీక్ష సమావేశం శనివారం ఆత్కూరు పోలీస్ స్టేషన్లో నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న కేసుల దర్యాప్తు త్వరితగతిన పూర్తి చేసి, బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. పేకాట, కోడిపందేలు వంటి జూదాలకు అడ్డుకట్ట వేయాలని అన్నారు. స్టేషన్ రికార్డ్స్ ఎప్పటికప్పుడు అప్డేట్స్ చేస్తూ, చెడు నడత గలవారిపై నిఘా ఉంచి నేరాల నిరోధానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. దొంగతనాలు జరగకుండా ఉండేందుకు రాత్రిళ్ళు గస్తీ తిరుగుతూ, పాత నేరస్తుల కదలికలను గమనించి క్రమం తప్పకుండా బైండోవర్ చేయాలని అన్నారు. రోడ్డు ప్రమాదల నివారణకు విజిబుల్ పోలీసింగ్ చేస్తూ, నిభందనలు అతిక్రమించి వాహనాలు నడిపే వారిపై చలానా విధించాలన్నారు. ఈ సమావేశంలో హనుమాన్ జంక్షన్ సిఐ సత్యనారాయణ, ఆత్కూరు ఎస్సై సురేష్, జంక్షన్ ఎస్ఐ జనార్ధన్ రావు, వీరవల్లి ఎస్ఐ పాల్గొన్నారు. జంక్షన్ సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో నేరాలు, ఇతర కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు.

గుండెపోటుతో హోంగార్డు మృతి

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు పోలీస్‌స్టేషన్‌లో హెూంగార్డ్ గా పనిచేస్తున్న వణుకూరుకు చెందిన బడుగు నాగరాజు గుండెపోటుతో మృతిచెందాడు. నాగరాజుకు ఇంటి దగ్గర గుండెపోటు రావడంతో ఆసుపత్రికి తరలిస్తున్న సమయంలో మృతి చెందాడు. నాగరాజు మృతిపై సీఐ మురళీకష్ణ, ఎస్ఐలు డి సందీప్, తాతాచార్యులు సంతాపం వ్యక్తం చేశారు.

మృతుడు నాగరాజు

పమిడిముక్కల సిఐగా చిట్టిబాబు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-పమిడిముక్కల : జూదం పేకాట కోడిపందాలపై ఆడే వారిపై కఠిన చర్యలు తీ తీసుకుంటామని పాడుముక్కల సీఐ వై చిట్టిబాబు అన్నారు. శనివారం పమిడిముక్కల సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో సిఐ బాధ్యతలు స్వీకరించారు. కాకినాడ సిఐగా పనిచేస్తూ బదిలీపై పమిడిముక్కల సిఐగా వచ్చారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మండలంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అలాగే గతంలో సీఐగా పనిచేసిన కిషోర్ బాబు విజయవాడ ట్రాఫిక్ సిఐగా బదిలీ అయ్యారు.

గుడివాడ-2 సిఐగా నాగప్రసాద్

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ టుటౌన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా సిహెచ్. నాగప్రసాద్ శనివారం బాధ్యతలు చేపట్టారు. నాగప్రసాద్ చల్లపల్లి సిఐగా ఇప్పటివరకు విధులు నిర్వహించి బదిలీపై గుడివాడ టూటౌన్ సిఐగా వచ్చారు.

లీలాకృష్ణ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : లీలాకృష్ణ సేవలు అభినందనీయమని ఎంపీడీవో డి కృష్ణవేణి అన్నారు. మండల కేంద్రమైన గుడ్లవల్లేరు గ్రామపంచాయతీలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న కాడి లీలాకష్ణ పదోన్నతి పై గ్రేడ్ 2 పంచాయతీ కార్యదర్శిగా నందివాడ మండలం దిండిగానిపూడి గ్రామపంచాయతీకి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఆయనకు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఓ మహమ్మద్ ఇమ్రాన్, విస్తరణఅధికారి వి.దిలిప్ కుమార్, కార్యదర్శి ఏ జె ఎల్ నరసింహారావు, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ నియోజకవర్గం టిడిపి వాణిజ్య విభాగం అధ్యక్షులు ఘంటసాల రాజమోహనరావు(కన్నయ్య) జన్మదిన వేడుకలు ఘనంగా శని వారం నిర్వహించారు. అవనిగడ్డలో ఎమ్మె ల్యే మండలి బుద్ధ ప్రసాద్ విజయలక్ష్మి దంపతులు, వారి తనయుడు మండలి వెంకట్ రాములు కన్నయ్యను సత్కరించి ఆయన చేత కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు మిఠాయిలు పంచిపెట్టారు. టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, బం డే రాఘవ, ఎలవర్తి ఆది, బచ్చు రఘునాథ్, ఆర్యవైశ్య పెద్దలు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న రాజమోహనరావు

నేడు మధుమేహ రోగులకు వైద్య శిబిరం

ప్రజాశక్తి - తిరువూరు : జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఆదివారం తిరువూరులో మధుమేహ రోగుల ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు జనవిజ్ఞాన వేదిక ప్రతినిధులు ఎం.హరికృష్ణ, కె.పాపారావు తెలిపారు. స్థానిక ఫ్యాక్టరీ సెంటర్లోని నాగార్జున స్కూలు ఆవరణలో తెల్లవారుజామున 5 గంటల నుంచి ఈ వైద్య శిబిరంలో రోగులకు వైద్య పరీక్షలు జరుగుతాయని తెలిపారు. రక్తపోటు, మధుమేహం, మూర్ఛ వ్యాధిగ్రస్తులకు రెండు నెలలకు సరిపడా మందులు ఇవ్వనున్నట్లు తెలిపారు.



ఎంఎల్‌ఎతో మాట్లాడుతున్న ఆర్యవైశ్యులు

ఆక్రమణకు గురైన స్థలంలో శృతివనం ఏర్పాటుకు వినతి

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు పట్టణంలో ఆక్రమణకు గురైన పొట్టి శ్రీరాముల విగ్రహ స్థలాన్ని స్వాధీనం చేసుకుని ఆ స్థలంలో పొట్టి శ్రీరాముల శృతి వనం ఏర్పాటు చేయించాలని పలువురు ఆర్యవైశ్యులు శనివారం ఎంఎల్‌ఎ కొలికపూడికి వినతి పత్రం అందజేశారు. గతంలో మిట్టపల్లి రంగయ్య గుప్తా రాలుపేటలో పొట్టి శ్రీరాముల విగ్రహం, అయన శృతి వనం ఏర్పాటుకు స్థలం ఇచ్చినట్లు ఎంఎల్‌ఎకు వివరించారు. ప్రస్తుతం అక్కడ ఉన్న స్థలం ఆక్రమణకు గురైందని, దాని స్వాధీనం చేసుకుని పొట్టి శ్రీరాముల, గాంధీ విగ్రహాలను నిర్మించి శృతి వనం ఏర్పాటు చేసేందుకు శాఖాపరమైన ఆదేశాలివ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తిరువూరు నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు గుడిమెట్ల వెంకట రామారావు, మిట్టపల్లి రంగనాథ గుప్తా, ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు గుడిమెట్ల మురళి, భూమా కనకయ్య, పరిసే రామలింగేశ్వరరావు, కొల్లిపర సుబ్బారావు, నాగుబండీ రామకష్ణ తదితరులు పాల్గొన్నారు.

బెజవాడ రాజారావుకు పూర్వ విద్యార్థుల సత్కారం

ప్రజాశక్తి - భవానీపురం : పశ్చిమ ప్రాంతానికి చెందిన బెజవాడ రాజారావు హైస్కూల్ కరెస్పాండెంట్ బెజవాడ రాజారావు వద్ద విద్య నభ్యసించిన పూర్వ విద్యార్థులు శనివారం కలిసి ఘనంగా సత్కరించారు. 1971-72 సంవత్సరంలో శ్రీ తేలప్రోలు రాజా హైస్కూల్‌లో పదో తరగతి చదివి వెళ్ళిపోయిన విద్యార్థులు తమ గురువైన బెజవాడ రాజారావు హైస్కూల్ కరెస్పాండెంట్ బెజవాడ రాజారావుని శనివారం పాఠశాలలో కలిసి సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు. వారి గత స్మతులను గుర్తు చేసుకున్నారు. వారు తమ జీవితంలో సాధించిన ఘన విజయాలను తెలిపారు. తమ గురువు రాజారావును కలిసిన వారిలో భవానీ హాస్పిటల్ వైద్యులు కె.సత్యనారాయణరావు, ఫైర్ ఆఫీసర్ అయిన బిఎస్ఆర్ చంద్ర శేఖర్ రెడ్డి, పారిశ్రామికవేత్త పాశం నాగేశ్వరరావు, బంగారు వ్యాపారులు మాజేటి కిషోర్, రాజేటి రామ్ ప్రసాద్, విశ్రాంత బ్యాంక్ ఉదోగి మణి రోషన్, ఎం.రామారావు గాయకుడిగా ఉన్నత స్థానాలకు చేరుకున్న సందర్భ రాజారావును సత్కరించారు.

బెజవాడ రాజారావును సత్కరిస్తున్న పూర్వ విద్యార్థులు

తిరువూరులో

విస్సన్నపేటలో

మైలవరంలో

జూనియర్ డాక్టర్ హత్యపై నిరసనలు ఉధృతం

కలకత్తాలో జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం హత్యను నిరసిస్తూ జిల్లా వ్యాప్తంగా పలుచోట్ల ఆందోళనలు వెల్లువెత్తాయి. వైద్యులు, వైద్య విద్యార్థులు, కళాశాలల విద్యార్థులు పెద్ద ఎత్తున నిరసనల్లో పాల్గొన్నారు. దోషులను కఠినంగా శిక్షించాలని పలువురు కోరారు.

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ వన్‌టౌన్ ప్రాంతంలో కృష్ణా డిస్ట్రిక్ ఫార్మా డీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ధర్నా చేపట్టారు. ఫార్మా డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ వన్‌టౌన్‌లోని వివిధ ప్రాంతాల్లో ఆర్‌ఆర్ అప్పారావు వీధి, చల్లంరాజు వీధి, సామరంగం చౌక్, విన్నకోట చౌక్ వివిధ ప్రాంతాల మీదుగా సాగిన ఈ ధర్నా కార్యక్రమంలో వైద్యురాలు మౌమితాను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ హోల్‌సేల్ మెడికల్ దుకాణదారులు నినదించారు. అసోసియేషన్ నాయకులు డి.వి.నారాయణ, బి.చిరంజీవి, సంధ్య శ్రీను, వెంకటేశ్వర్లు, ప్రసాద్, కేజిఎల్ నారాయణ, శివ, సాయి, సతీష్, మక్బూల్, భరత్, జగదీష్, సంతోష్, షణ్ముఖ, పిటి నాయుడు, రవి, శంకర్, పి.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న అనురాగ్ హాస్పిటల్ సిబ్బంది, కార్పొరేటర్ మహదేవ్ అప్పాజీ

అనురాగ్ హాస్పిటల్ సిబ్బంది నిరసన

జూనియర్ వైద్యురాలును అత్యాచారం చేసి హత్య చేసినవారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ 53వ డివిజన్‌లో డాక్టర్ మాజేటి మాధవి ఆధ్వర్యంలో అనురాగ్ హాస్పిటల్ సిబ్బంది ధర్నా కార్యక్రమం నిర్వహించి, తమ నిరసన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న 53వ డివిజన్ కార్పొరేటర్ మహదేవు అప్పాజీరావు మాట్లాడుతూ కలకత్తాలో జరిగిన ఈ దుస్సంఘటనపై దేశవ్యాప్తంగా ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఈ హత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

నిందితులను ఉరితీయాలి : ఆకుల

భవానీపురం : కలకత్తాలోని ప్రభుత్వ వైద్యశాలలో జూనియర్ డాక్టర్ అత్యాచారం సంఘటనలో సామూహిక అత్యాచారానికి తెగబడిన దోషులను కఠినంగా శిక్షించాలని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సంఘటనలో అత్యాచారానికి తెగబడ్డ నిందితులను వెంటనే అరెస్టు చేసి ఉరితీయాలని డిమాండ్ చేశారు. ఈ కేసును త్వరితగతిన విచారించి నిందితులకు ఉరిశిక్ష వేసేలా చూడాలని సిబిఐ యంత్రాంగానికి ఆకుల శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

వైద్యుల నిరసన

ఇబ్రహీంపట్నం : పశ్చిమ బెంగాల్లో వైద్య విద్యార్థి పై జరిగిన సామూహిక అత్యాచారం, హత్యకు నిరసనగా నిమ్రా వైద్య కళాశాలలో విద్యార్థులు నిమ్రా హాస్పిటల్‌లోని వైద్యులు నిరసన కార్యక్రమం చేపట్టారు. అత్యవసర సేవ తప్ప మిగిలిన సేవను బహిష్కరిస్తూ నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్లో ప్రదర్శన నిర్వహించారు. జూనియర్ డాక్టర్‌పై అత్యాచారాన్ని ముక్తకంఠంతో వైద్యులు ఖండించారు.

మైలవరంలో వైద్యుల నిరసన ర్యాలీ

మైలవరం : కోల్‌కతాలో జూనియర్ వైద్యురాలిపై అత్యాచారం హత్యకు నిరసనగా మదర్ థెరిసా

నందిగామలో నిరసన

చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి పంచాయతీ కూడలి వరకు వైద్యులు, విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మదర్ థెరిసా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు కోయ సుధా, సిఐటియు నాయకులు సిహెచ్.సుధాకర్, ప్రజా సంఘాల నాయకులు, ప్రభుత్వ డాక్టర్లు వైద్యులు, చంద్రాల పిహెచ్‌సి డాక్టర్లు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, ప్రైవేట్ ఆస్పత్రి వైద్యులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

నల్ల రిబ్బన్లు ధరించి నిరసన

మండలంలోని చంద్రాల పిహెచ్‌సి మెడికల్ అధికారి సునీల్ ఆధ్వర్యంలో శనివారం కలకత్తాలో మహిళా జూనియర్ డాక్టర్‌పై జరిగిన అత్యాచారానికి నిరసనగా నల్ల రిబ్బన్లు ధరించి మైలవరం పురవీధుల్లో ర్యాలీ, మానవహారం చేశారు. ఈ సందర్భంగా సంద్రాల వైద్యాధికారి సునీల్ మాట్లాడుతూ గ్రామాల్లో పనిచేస్తున్న మహిళా వైద్య సిబ్బందికి రక్షణ కరువైందన్నారు. దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, సిహెచ్‌ఓస్, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలో, ఆశాలు పాల్గొన్నారు.

కంచికచర్లలో వైద్య సిబ్బంది నిరసన...

ప్రజాశక్తి - కంచికచర్ల : కలకత్తాలో వైద్య విద్యార్థినిపై హత్య, హత్యాచారం ఘటనకు బాధ్యులైన నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ కంచికచర్లలో వైద్య సిబ్బంది ఆందోళన నిర్వహించారు. కంచికచర్ల, పెండ్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ మధురిమ, డాక్టర్ జెస్సీ లివింగ్ ఫెయిత్, డాక్టర్ పవన్ నరేంద్ర వర్మ, డాక్టర్ జివి రాఘవేంద్ర ఆధ్వర్యంలో వైద్య, ఆరోగ్య సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి స్థానిక చెవిటికల్లు రోడ్డు సెంటర్ నుండి బస్టాడ్ సెంటర్ వరకు ప్రధాన రహదారిపై నిరసన ప్రదర్శన చేశారు. బస్టాడ్ సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. వైద్య ఆరోగ్య సిబ్బంది శౌరీలమ్మ, దస్తగిరి, కె.శ్రీనివాసరావు, సాంబశివరావు, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది నిరసన ర్యాలీ

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : 'కలకత్తా వైద్య విద్యార్థిని'పై అత్యాచారం, హత్యపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సందేశ్, డాక్టర్ మణిబాబు ఆధ్యర్యంలో మండల ఆరోగ్య సిబ్బంది, ఆశాలు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు సందేశ్, మణిబాబు మాట్లాడుతూ, వైద్య విద్యార్థినిపై అత్యాచారం, హత్యను ఖండిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా 2 నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ సందేశ్, మణిబాబు, వైద్య సిబ్బంది, ఆశలు పాల్గొన్నారు.

ర్యాలీ

తిరువూరు : చౌటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, పాఠశాల విద్యార్థులు శనివారం గ్రామంలో నిరసన వ్యక్తం చేశారు. ఆరోగ్య కేంద్రం నుంచి చౌటపల్లి సెంటర్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

రెడ్డిగూడెంలో ర్యాలీ

అంబేద్కర్ విగ్రహానికి వినతి

విస్సన్నపేట : స్థానిక విసన్నపేటలో మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ నుండి అంబేద్కర్ బొమ్మ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇస్తూ నిందితులకు కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు డాక్టర్లు ఎఎన్ఎంలు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు. **నందిగామ :** నందిగామ గాంధీ సెంటర్‌లో శనివారం రాత్రి ప్రజాసంఘాలు ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన చేశారు. గాంధీ సెంటర్ నుండి మెయిన్ బజార్ వరకు నిరసన ప్రదర్శన చేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి కటారపు గోపాల్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు సయ్యద్ ఖాసిం, న్యాయవాది సంఘం ఆజాద్, గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కవర్తపు కృష్ణ మూర్తి, నందిగామ నియోజకవర్గ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం నాయకులు డివి నాగేశ్వరరావు, నాయకులు మహిళా సంఘం నాయకులు, సిఐటియు నాయకులు కర్రి వెంకటేశ్వరరావు, సురేష్, రామారావు, జర్నలిస్టు సంఘం నాయకులు ఎవి.నారాయణ, పాల్గొన్నారు.

తాగునీటి సమస్య లేకుండా చూడాలి : ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి - వత్సవాయి : గ్రామంలో త్రాగునీటి సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య కషి,అధికారులు త్రాగునీటి సమస్య లేకుండా ప్రజలకు నీరు అందించాలని స్థానిక శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య అన్నారు. వత్సవాయి మండలంలో లింగాలలో తాగునీటి సమస్య ఉండటం వలన గ్రామ ప్రజలు శాసనసభ్యులు శ్రీరాం తాతయ్య దష్టికి తీసుకురాగా వత్సవాయి గ్రామంలో అధికారులతో సమావేశం ఏర్పాటు చేసినారు లింగాల వద్దనున్న కొత్త పైపులైనుకు గతంలో వత్సవాయి గ్రామానికి ఉన్నటువంటి పాత పైపులైను ను జాయింట్ చేసి గ్రామ ప్రజలకు త్రాగునీరు అందించి నీటి సమస్య లేకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో వత్సవాయి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, గ్రామ సర్పంచ్ భూక్య సీతమ్మ, అధికారులు నాయకులు పాల్గొన్నారు.

వైద్యురాలి హత్యపై నిరసనల వెల్లువ

మచిలీపట్నంలో...

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : కొల్‌కత్తాలోని మహిళా వైద్యురాలిపై అమానుషంగా సామూహిక అత్యాచారం చేసి పాశవికంగా హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఐఎంఎ మచిలీపట్నం శాఖ ఆధ్వర్యంలో శనివారం నగరంలో వైద్య సేవల నిలిపివేసి మచిలీపట్నం వైద్య కళాశాలలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. వైద్యులు శివ ప్రసాద్, బాలసుబ్రమణ్యం, ఫణి కుమార్, కేశవ్ కష్ణ, శ్రీనివాసరావులు మాట్లాడుతూ ఘటనపై సిబిఐ ఆధ్వర్యంలో త్వరితగతిన నేర పరిశోధన పూర్తి చేసి నేరానికి పాల్పడిన వారికి కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆసుపత్రులలో డ్యూటీలో ఉన్న వైద్యులకు, వైద్య సిబ్బందికి తగిన రక్షణ కల్పించే వ్యవస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక రక్షణ చట్టాలు కేంద్ర స్థాయిలో తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం ఐఎంఏ, మచిలీపట్నం మెడికల్ కాలేజ్ సభ్యులు పాల్గొన్నారు.

అలాగే కృష్ణాజిల్లా వైద్యులు శనివారం మచిలీ పట్నం నగరంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వారి కార్యాలయం వద్ద ప్లకార్డులతో డ్యూటీ లో ఉన్న వైద్యులకు రక్షణ కల్పించాలని, ప్రాణం కోల్పోయిన ట్రైనీ డాక్టర్ కి వెంటనే న్యాయం చేయాలని నినాదాలు చేశారు. వైద్యులు అరుణ్ , సాయికిరణ్ , మహేష్, హిమబిందు, జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు పాల్గొన్నారు.

అలాగే వైద్య విద్యార్థిని హత్య అత్యాచారం చేసిన ఘటనపై దోషులను వెంటనే కఠినంగా శిక్షించాలని సిఐటియు కష్ణా జిల్లా కోశాధికారి బూర.సుబ్రహ్మణ్యం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం మచిలీపట్నంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఐఎంఏ ఇచ్చిన పిలుపులో భాగంగా మెడికల్ ఎంప్లాయిస్ మచిలీపట్నం సర్వజన ఆస్పత్రి వద్ద చేస్తున్న ఆందోళనకు సిఐటియు కష్ణా జిల్లా కమిటీ తరఫున సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా బూర. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ వైద్యులపై దాడి చేసిన వారిని ప్రభుత్వాలు కఠినంగా శిక్షించాలని అన్నారు. సిఐటియు కృష్ణా జిల్లా ఉపాధ్యక్షులు యం.పోలినాయుడు మాట్లాడుతూ వైద్యులపై జరుగుతున్న దాడులకు రాష్ట్ర స్థాయిలో కాకుండా కేంద్ర స్థాయిలో వైద్యుల రక్షణకు చట్టం వస్తేనే న్యాయం జరుగుతుందన్నారు. ఏఐటీయూసీ జిల్లా నాయకులు లింగం పిలిప్, ఏఐటీయూసీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు బెల్లంకొండ కోటేశ్వరరావు, ఏఐటీయూసీ నాయకులు ఓఎల్ రావు, సిఐటియు నాయకులు సిహెచ్ జై రావు తదితరులు పాల్గొన్నారు. వైద్య విద్యార్థులు ప్రభుత్వ ఆసుపత్రి నుండి రామానాయుడు పేట సెంటర్ వరకు ర్యాలీగా వచ్చి మానవహారం నిర్వహించారు. **ప్రజాశక్తి - గుడివాడ :** గుడివాడలో గ్రామీణ వైద్యులు నల్ల రిబ్బన్‌లు కట్టి నిరసన తెలిపారు. శనివారం స్థానిక నెహ్రూచౌక్ సెంటర్‌లో ఫెడరేషన్ ఫెంపా రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ ఛైర్మన్ నండూరి ఉమాశంకర్ మాట్లాడుతూ ట్రైనీ వైద్యురాలిపై అత్యాచారం ఆపై హత్య ఆటవికతను తలపిస్తోందన్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల ఏరియా గౌరవాధ్యక్షుడు మున్సిపల్ మాజీ ఛైర్మన్ లంకదాసరి ప్రసాదరావు, ఆర్.ఎం.పి గుడివాడ ఏరియా అధ్యక్షులు పంగా ఎర్రంనాయుడు, ఏరియా వర్కింగ్ ప్రెసిడెంట్ గుదే నాగచంద్రశేఖర్, కోశాధికారి చీకుర్తి ప్రదీప్‌కుమార్, సభ్యులు జేవీ లక్ష్మీనారాయణ, మేడూరి రమేష్‌బాబు, పోలన సురేష్‌బాబు, విజయ, శిరీష, గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

ఈవిఆర్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో.....

గుడివాడ ఈవిఆర్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్య సిబ్బందిచే నిరసన తెలిపినట్లు ఈవిఆర్ గ్రూప్స్ సిఈఓ ఈడ్పుగంటి శ్రీనివాస్ చెప్పారు. వైద్య విద్యార్థినికి న్యాయం జరిగేవరకు అందరూ ముందుకు రావాలని కోరారు.

డ్యూటీ డాక్టర్స్ కి రక్షణ చట్టం కల్పించి వారిని కాపాడాలని సిపిఎం పట్టణ కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సుందరయ్య భవనంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డ్యూటీ డాక్టర్ని అతి కిరాతంగా రేప్ చేసి చంపడం దారుణమన్నారు. డాక్టర్స్ కి రక్షణ చట్టం కల్పించాలని, దోషుల్ని కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా పట్టణ కార్యదర్శి పి రజిని తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** ఇటీవల కలకత్తా రాష్ట్రంలో జూనియర్ డాక్టర్ మౌనికపై అత్యాచారం చేసి హత్య చేసిన నేరస్తులను అరెస్టు చేసి న్యాయస్థానాల ద్వారా తగిన శిక్షలు విధించాలని కోరుతూ దివిసీమలోని గ్రామీణ వైద్యులు సెంటర్లను శనివారం బందు చేశారు.కష్ణ, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాలోని ఆర్‌ఎంపి పిఎంపి వైద్యులంతా బంద్ నిర్వహించారు. గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షులు బి వెంకటరాజు, ప్రధాన కార్యదర్శి ఎం రాంబాబు, జిల్లా కమిటీ సలహా మండలి ఛైర్మన్ బడే బావున్నారాయన, దివిసీమ ఏరియా కార్యదర్శి కేఎల్ కోటేశ్వరరావు, కోశాధికారి వడ్డి రామారావు పర్యవేక్షించారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** మహిళలు, మహిళా వైద్యులపై దాడులు అరికట్టేందుకు తక్షణ శిక్ష అమలు చేసేలా ప్రత్యేక చట్టాలను తీసుకు రావాలని వైద్యులు డిమాండ్ చేశారు. కోల్కతాలో ఆర్జీకర్ మెడి కల్ కళాశాలలో జూనియర్ వైద్యురా లిపై హత్యాచారం ఘటనను నిరసిస్తూ శనివారం ఉయ్యూరు ప్రభుత్వ వైద్యశాల వైద్యులు, సిబ్బంది ఆధ్వర్యంలో వైద్యశాల ఎదుట నిరసన ప్రదర్శన చేశారు. కోల్ కతా ఘటన సభ్యసమాజం తలదించుకునే దురదష్టకర ఘటన అని జూనియర్ మహిళా వైద్యురాలిపై హత్యాచారం అమాను షమని వైద్యులు ఆగ్రహం వ్యక్తచేశారు. ఘటనకు సంబంధించి నిందితుడిని కఠినంగా శిక్షించాలని డి మాండ్ చేశారు. ఘటనను నిరసనగా ప్లకార్డులు చేతబూని వైద్యులు, సిబ్బంది ప్రదర్శన నిర్వహించారు. వైద్యశాల సూపరిం టెండెంట్ పి.మురళి, మహిళా వైద్యులు అనూష, రో హిణి, నాగస్వరూప, ఫార్మసిస్టు మహీధర్ పాల్గొన్నారు.

గ్రామీణవైద్యుల నిరసన

జూనియర్ డాక్టర్ మౌనికపై హత్యాచారాన్ని నిరసిస్తూ ఉయ్యూరులో గ్రామీణ వైద్యుల సంఘం ఉమ్మడి కష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఫెడరేషన్ క్రమశిక్షణ కమిటీ కార్యాదర్శి నెల్లి రాంబాబు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహి ంచారు.

అలాగే వైద్యురాలి హత్యపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ జమీల్ అహ్మద్ బేగ్ తీవ్రంగా ఖండించారు. ఈ హేయమైన చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని, ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ చేసి నిష్పక్షపాతంగా న్యాయ విచారణ చేసి నిందితులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు :** కంకిపాడులోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సిహెచ్ దుర్వాసులు కంకిపాడు గవర్నమెంట్ హాస్పిటల్‌లకు చెందిన డాక్టర్లు , వైద్య వైద్య సిబ్బంది ఎమ్మార్వో ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించి తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. **ప్రజాశక్తి-గన్నవరం :** శనివారం జిల్లాలోని గ్రామీణ వైద్యులందరూ ఫస్ట్ ఎయిడ్ సెంటర్‌లు శనివారం బంద్ చేశారు. ఉమ్మడి కృష్ణా జిల్లా కోశాధికారి కె.రంగారావు, జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసరావు కె. నరసింహారావు , ఏరియా అధ్యక్షులు కె.చైతన్య, ఏరియా సెక్రటరీ ప్రతాప్ కుమార్ పాల్గొన్నారు.

గుడివాడలో నిరసన తెలుపుతున్న గ్రామీణ వైద్యులు

గుడివాడలో నిరసన తెలుపుతున్న ఈవిఆర్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డాక్టర్లు

కంకిపాడులో నిరసన తెలుపుతున్న వైద్యులు

ఉయ్యూరులో నిరసన తెలుపుతున్న వైద్యులు

బందరులో నిరసన తెలుపుతున్న వైద్యులు

జాతీయ స్థాయిలో సత్కారం గర్వకారణం : సర్పంచ్

ప్రజాశక్తి-చల్లపల్లి : జాతీయ స్థాయిలో సత్కారం గర్వకారణం అని చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి అన్నారు. భారతదేశ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు కేంద్ర ప్రభుత్వ పంచాయతీ రాజ్ శాఖ ఆహ్వానం మేరకు న్యూఢిల్లీ పర్యటన విజయవంతం అయిందన్నారు. తమ బందానికి నోడల్ అధికారి వినోద్ కుమార్ నేతృత్వం వహించినట్లు తెలిపారు. పంద్రాగస్ట్ వేడుకల్లో కేంద్ర మంత్రి చేతులమీదుగా సత్కారం అందుకునే స్థాయిలో తనకు లభించిన గుర్తింపు సమిష్టి కషితోనే సాధ్యమైందన్నారు. చల్లపల్లి గ్రామానికి జాతీయ గుర్తింపు వచ్చేందుకు దోహదం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు.

వయనాడ్ బాధితులకు విరాళాలు అభినందనీయం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : కేరళ వయ నాడ్ వరద బాధితులను ఆదుకునేందుకు, స్వచ్ఛంద సంస్థల హాస్టళ్ల నిర్వహణకు విరాళాలు అందజేయడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. శనివారం నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో సిరి పబ్లికేషన్స్ అధినేత, స్టార్ విద్యాసంస్థల మెంటర్ శ్రీరామ్ తన పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులతో కలిసి 50 వేల రూపాయల బ్యాంకు చెక్కును వయనాడు బాధితుల సహాయార్థం ముఖ్య మంత్రి సహాయ నిధి కోసం జిల్లా కలెక్టరుకు అందజేశారు. దీంతో జిల్లా కలెక్టర్ సిరి పబ్లికేషన్స్ అధినేత శ్రీరాములును అభినందించారు. అలాగే జిల్లా కలెక్టర్ విద్యార్థిని విద్యార్థులను కూడా అభినందిం చారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డిఆర్‌ఓ శ్రీదేవి, స్టార్ లిఅకడమిక్ డైరెక్టర్ అయ్యప్ప స్వామి , మానవతా స్వచ్ఛంద సంస్థ కో ఛైర్మన్ ముదిగొండ శాస్త్రి ,స్టార్ కాలేజ్ ప్రిన్సిపల్ ఎం. ఎల్. ఆదిత్య , సన్ స్టార్ స్కూలు ప్రిన్సిపల్స్, స్టార్ కాలేజ్ ప్రిన్సిపల్స్ ,ఉపాధ్యాయ , ఉపాధ్యాయేతరలి సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు విరాళం అందిస్తున్న దృశ్యం

డిగ్రీ కళాశాల విద్యార్థులు క్షేత్రస్థాయిలో పర్యటన

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన అర్థశాస్త్ర విభాగం అధిపతి డాక్టర్ ఏ వీరకుమారి ఆధ్వర్యంలో విద్యార్థులకు క్షేత్ర పర్యటనలో భాగంగా పులిగడ్డలో గల రఘురామ హైస్కూల్ స్టోరేజ్ యూనిట్ని శనివారం సందర్శించారు. విద్యార్థులకు ఐస్ బ్లాక్లు తయారు చేసే విధానంపై అవగాహన కల్పించడం అలాగే ఐస్ బ్లాక్ ల తయారీకి అయ్యే పెట్టుబడి తయారీ విధానం మార్కెటింగ్ సౌకర్యాల వంటి అంశాలపై అవగాహన కల్పించారు. స్వయం ఉపాధి పట్ల వ్యవస్థాపక నైపుణ్యాల పట్ల విద్యార్థులకు అభిరుచిని పెంచేందుకు ఈ క్షేత్ర పర్యటన ఎంతో ఉపయోగముగా ఉంటుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి ఉమారాణి అన్నారు. ఈ కార్యక్రమంలో అర్థశాస్త్ర అధ్యాపకురాలు ఎం లావణ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు శానిటరీ ప్యాడ్‌లు పంపిణీ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక పశ్చిమ నియోజకవర్గంలో ఉన్న పాదుర్తి సుందరమ్మ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు శానిటరీ పాడ్స్ పంపిణీ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎంఎస్.బేగ్ చేతుల మీదుగా 242 మంది విద్యార్థినులకు శానిటరీ పాడ్స్ అందించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ కిట్‌లు స్పాన్సర్ చేసిన బివిడిపి గ్రూప్స్ ఛైర్మన్ బి.ఎన్.వి. రాఘవ్ –రఘువర్, మాపిల్‌బియర్ కెనడియన్ ప్రీ–స్కూల్ కరెస్పాండెంట్ భార్గవి రాఘవ తదితరులు పాల్గొన్నారు. న్యూ స్టార్ మోడరన్ థియేటర్ గ్రూప్ దిలీప్ అండ్ టీమ్, వెంకటేశ్వర యోగ సేవా కేంద్రం గురుజీ దుర్గాభవాని వారి బృందం, డాక్టర్ రబియా బాస్రీ, రాయన అరుణ్‌కుమార్, సుందరమ్మ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు డి.రత్నకుమారి, విద్యాదాత ఫౌండేషన్ ఛైర్మన్ తమ్మిన రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

జగ్గయ్యపేట : పట్టణంలోని 31 వ వార్డు శాంతినగర్‌లో రూ.10 లక్షలతో నిర్మిస్తున్న డ్రెయినేజీ నిర్మాణ పనులకు వార్డు కౌన్సిలర్స్, స్థానిక నాయకులతో కలిసి శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్, వార్డు కౌన్సిలర్స్, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

తండాల్లో సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి - విస్సన్నపేట : ఎంఎల్ఎ కొలికపూడి శ్రీనివాసరావుకు శనివారం చంద్రుపట్ల గ్రామం కొర్రతండా వాసులు తమ సమస్యలు చెప్పుకోవడంతో ఆస్థలానికి వెళ్లారు. కొర్రతండాలో పర్యటించిన ఎంఎల్ఎకు తండావాసులు తమ సమస్యలను చెప్పుకోవడానికి రాగా తానే సమస్య ఉన్న చోటకు వస్తానని ఆ ప్రాంతానికి వెళ్లారు. స్థానికంగా చుట్టుపక్కల ఏయే అవసరాలున్నాయో లిస్ట్ తయారుచేసి తన దృష్టికి తీసుకురావాలని వారానికి ఒకసారి తండాలో పర్యటిస్తానని తండావాసులకు తెలిపారు. చదువుకున్న యువతకు ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, తిరువూరులో ఉచిత అంబేద్కర్ స్టడీ సర్కిల్‌కు తండావాసుల పిల్లలను పంపించాలని సూచించారు. ఈ ఐదేళ్లలో తిరువూరు నియోజకవర్గంలోని తండాల నుంచి 50 నుంచి 100 మంది యువత ఎస్‌ఐలుగా, కానిస్టేబుల్స్‌గా ఎంపిక కావాలని ఆకాంక్షించారు. అనంతరం తండావాసులతో మాట్లాడుతూ ఒక విశాలవంతమైన స్థలాన్ని చూడాలని అక్కడ సేవాలాల్, అంబేద్కర్, ఎన్టీఆర్ విగ్రహాలు ఏర్పాటు చేస్తామని తండావాసులకు హామీ ఇచ్చారు.

మంచినీటి సదుపాయంపై కమిషనర్ సమీక్ష

ప్రజాశక్తి - నందిగామ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారి ఆదేశముల మేరకు ప్రతి ఇంటికి మంచినీటి సదుపాయం అందించే పథకం క్రింద కమీషనర్ సంచాలకులు, పురపరిపాలనా శాఖ, ఎ.పి., వడ్డేశ్వరం వారు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జ్ కమిషనర్ ఫణి శ్రీనివాసరావు మంచి నీటి సదుపాయం పై ప్రజలు నుండి వివరాలు సేకరించారు. వాటర్ టాప్ గ్యాప్ అనాలసిస్ (డ్రింక్ ఫ్రమ్ ట్యాప్) సర్వే ద్వారా నందిగామ పట్టణ పరిధిలోని ప్రతి ఇంటికి మంచినీటి కుళాయి అందించే నిమిత్తం సచివాలయ సిబ్బంది ద్వారా అన్ని వార్డులలో ఉన్న గహాల్లో ఎన్ని గృహాలకు మంచినీటి కుళాయి ఉందో తెలుసుకున్నారు. ఎన్ని గృహాలకు మంచినీటి కుళాయిలు లేనిదీ, పైప్‌లైన్ సౌకర్యం లేని ప్రదేశాలపై మూడు రోజుల్లో మూడు రోజుల్లో ప్రతి గృహాన్ని సర్వే చేసి సంబంధిత

మంచినీటి కుళాయిలపై వివరాలు సేకరిస్తున్న సిబ్బంది

వివరాలను ఆన్లైన్‌లో నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. పట్టణ పరిధిలోని అన్ని సచివాలయాలను శనివారం క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేశారు. పట్టణ పరిధిలో ఉన్న ప్రజలు అందరూ సదరు సర్వేకు సహకరించి తగు సమాచారం సచివాలయ సిబ్బందికి అందజేయాలని ప్రజలను కోరారు.

విస్సన్నపేటలో ఎంఎల్ఎ కొలికపూడి పర్యటన

ప్రజాశక్తి - విస్సన్నపేట : మండలంలో పర్యటించిన తిరువూరు నియోజకవర్గ శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు పిట్లవారిగూడెం ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించారు. పర్యటనలో భాగంగా డ్రైనేజీ విభాగాలను డ్రైనేజీలపై ఉన్న కట్టడాలను పరిశీలించారు. స్థానిక సామాజిక ప్రభుత్వ ఆసుపత్రిలో అభవద్ధి కమిటీ ఎన్నికల్లో పాల్గొన్నారు. ఎన్నికైన వారిని, ఆరోగ్య అధికారిని శాలువాతో సత్కరించారు. విస్సన్నపేట స్టేషన్ నుండి ఉత్తమ ఎస్ఐగా ప్రశంసా పత్రాన్ని పొందిన ఎస్ఐ రామకృష్ణ ప్రత్యేకంగా అభినందించారు. మరోసారి ప్రశంసాపత్రాన్ని ఆయన చేతుల మీదుగా ఎస్ఐ రామకృష్ణకు అందించారు. ఉత్తమ ఎస్ఐగా ఎంపికైన రామకృష్ణకి స్టేషన్ సిబ్బంది, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

నూతన ఎస్ఐ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - వత్సవాయి : వత్సవాయి ఎస్ఐగా పి.ఉమామహేశ్వర రావు శనివారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. మండలంలో శాంతియుత వాతావరణం ఉల్లంఘించిన, అక్రమ వ్యాపారాలు నిర్వహించిన, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన, వారిపై కఠిన

చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో – గొడవలు సృష్టిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. గంజాయి అక్రమ మద్యం రవాణా చేసే వారిపై ఉపేక్షించేది లేదని ఆయన తెలిపారు. రైటర్ దేవేందర్, మధు, జయరాజు, కోర్ట్ కానిస్టేబుల్ యోగ నాయక్, వంశీ, కృష్ణ, శ్రీను ఎస్ఐ ఉమా మహేశ్వరరావును కలిసి ఘన స్వాగతం పలికారు.

అసోచామ్ ఆధ్వర్యంలో వ్యాపార అవకాశాలపై సదస్సు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అసోసియేటెడ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆఫ్ ఇండియా (అసోచామ్), ఎరైజ్ ఇంటిగ్రేటెడ్ ఇండస్ట్రియల్ ప్లాట్‌ఫారమ్స్ సహకారంతో వ్యాపార అవకాశాలపై ప్రత్యేక ఇంటరాక్టివ్ సెషన్‌ను విజయవంతంగా నిర్వహించినట్లు అసోచామ్ హెడ్ దినేష్ తెలిపారు. నగరంలోని నోవొటెల్ హోటల్లో జరిగిన ఈ సదస్సు, ఆఫ్రికాలోని అవకాశాలతో భారతీయ వ్యాపారాలను అనుసంధానం చేయడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఆఫ్రికా అందించే లాభదాయక అవకాశాలను అన్వేషించడానికి 80 కంటే ఎక్కువ కంపెనీల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఆఫ్రికా, ఇతర దేశాలలో అందుబాటులో ఉన్న విభిన్న వ్యాపార, పెట్టుబడి అవకాశాలపై సమాచారం, ఈ ప్రాంతం వ్యూహాత్మక ప్రాముఖ్యత, ఆర్థిక సామర్థ్యాన్ని గురుంచి తెలిపారు. ఆఫ్రికాలో వ్యాపార కార్యక్రమాలు నిర్వహించటం వల్ల కలిగే ప్రయోజనాలు, అంతర్జాతీయ మార్కెట్‌లలో తమ వ్యాపార సామర్థ్యాన్ని ఎలా పెంచుకోవాలో నిపుణులు వెల్లడించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి అండ్ టిజి బిజినెస్ డెవలప్‌మెంట్ హెడ్ ఎకె.ప్రమోద్ కుమార్ కె.బెనిన్ బిజినెస్ డెవలప్‌మెంట్ హెడ్ హితేష్ నాగరాజయ్య తదితరులు పాల్గొన్నారు.

సిఐను సత్కరిస్తున్న దృశ్యం

సిఐకి సత్కారం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన వై.వి.ఎల్.నాయుడును శనివారం నందిగామ మండల టిడిపి నాయకులు కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నందిగామ మండల టిడిపి అధ్యక్షుడు వీరంకి వీరస్వామిన్, ప్రధాన కార్యదర్శి తోట నాగమల్లేశ్వరరావు, వేల్పుల బిక్షాలు, తదితరులు పాల్గొన్నారు.

మహిళ మృతదేహం లభ్యం

జగ్గయ్యపేట :

మండలంలోని చిల్లకల్లు పోలీస్ స్టేషన్ పరిధిలో గరికపాడు పాలేరు వద్ద గుర్తుతెలియని మహిళ మృతదేహం (45 – 55 సంవత్సరాల వయసు ఉండొచ్చు) ఉన్నట్లు పోలీసులు తెలిపారు. వివరాలకు చిల్లకల్లు సబ్ఇన్ స్పెక్టర్‌ను సంప్రదించాలని మరిన్ని వివరాలకు 9440796465 నెంబర్‌కు ఫోన్ చేయాలని కోరారు.

మృతుని కుటుంబానికి రూ.5 లక్షలు అందజేత

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇటీవల కృష్ణానదిలో జరిగిన పడవ ప్రమాదంలో మతి చెందిన ఇబ్రహీంపట్నం మండలం తుమ్మలపాలెం గ్రామానికి చెందిన లంకె అన్నవరం మతికి సంబంధించి రాష్ట్రప్రభుత్వం నుంచి రూ.5లక్షల నష్టపరిహారం మంజూరైంది. ఈ ఆర్థిక సాయాన్ని ఎంఎల్ఎ వసంత వెంకట కృష్ణప్రసాదు శనివారం అందజేశారు. చెక్కును మైలవరం ఎంఎల్ఎ విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఎంఎల్ఎ కృష్ణప్రసాదుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక ఎన్‌డిఎ మహాకూటమి నాయకులు పాల్గొన్నారు.



స్కూల్ మేనేజ్‌మెంట్ ఛైర్మన్ ఎంపిక

ప్రజాశక్తి - వీరులపాడు : జిల్లా పరిషత్ పాఠశాలలో యాజమాన్యం స్కూల్1 మేనేజ్మెంట్ ఛైర్మన్‌గా మాదల రామకృష్ణ విద్యార్థులు తల్లిదండ్రులు ఛైర్మన్‌గా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ నన్ను స్కూల్ మేనేజ్మెంట్ ఛైర్మన్ బాధ్యతలు ఎంపిక చేసినందుకు ఉపాధ్యాయులు మరి విద్యార్థులకు తల్లిదండ్రులకు ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు. స్కూల్లో చదివే విద్యార్థులకు ఉపాధ్యాయుల సహకారంతో క్రమశిక్షణ గల విద్యార్థులుగా తయారు చేయడానికి కృషి చేస్తానన్నారు. జూనియర్ కాలేజీ మంజూరైనప్పటికీ తక్కువ మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ కోర్సులు అడ్మిషన్ పొందారు. కాలేజీ ఉపాధ్యా యులు కొరత వల్ల జూనియర్ కాలేజీ పూర్తిస్థాయి ఏర్పాటు కాలేకపోయిందన్నారు.

శైవ క్షేత్రాలలో తైలాభిషేకం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మండలంలో పలు శైవ క్షేత్రాల్లో శనివారం శని త్రయోదశి పర్వదినం నిర్వహించారు. కూడలి సంగమేశ్వర స్వామి, గోళ్ళమూడి శంభు లింగేశ్వర స్వామి తదితర దేవాలయాల్లో నవగ్రహాలకు ప్రత్యేక పూజలు, శనీశ్వరుడి తైలాభిషేకం నిర్వహించారు. రామలింగేశ్వర నగర్ శనీశ్వర స్వామి దేవాలయం, రామలింగేశ్వర స్వామి దేవాలయం, భాస్కరానందాశ్రమం, నవగ్రహాలకు పురోహితులు వైఎస్ఆర్‌కె ప్రసాద్ శర్మ, దుర్భాకుల ఆంజనేయ ప్రసాద్ శర్మ, గౌరీ పెద్ది శేష సాయి శర్మల ఆధ్వర్యంలో నవగ్రహాలకు పాలాభిషేక పుష్పాభిషేకాలు, శనీశ్వరునికి తైలాభిషేకం పూజలు నిర్వహించారు.

రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ

ప్రజాశక్తి - తిరువూరు :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ 67వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నియోజకవర్గ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో తిరువూరు వైద్య విధాన పరిషత్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. సిఐ కె.గిరిబాబు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ గార్గేయి చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐ గిరిబాబు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో జర్నలిస్టల సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు చేసి సాధించిన ఘనత వర్కింగ్ జర్నలిస్టలకు దక్కుతుందని తెలిపారు.

ప్రజాశక్తి
జిల్లా వార్తలు 7
ఆదివారం 18 ఆగస్టు 2024

విజయవాడ-ముంబై విమాన సర్వీసు ప్రారంభం

ప్రజాశక్తి-గన్నవరం : రాజధాని ప్రాంతానికే తలమానికంగా వున్న విజయవాడ ఎయిర్ పోర్ట్‌లో కొత్త టెర్మినల్ ను వచ్చే వేసవికాలంలో ప్రారంభించే విధంగా కృషి చేస్తున్నట్లు ఎయిర్ పోర్ట్ అథారిటీ వైస్ చైర్మన్ విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ తెలిపారు. విజయవాడ (గన్నవరం) ఎయిర్ పోర్ట్ లో విజయవాడ నుంచి ముంబైకి ఇండిగో సర్వీసును ఎయిర్ పోర్ట్ అథారిటీ చైర్మన్ హెూదాలో ఎంపి వల్లభనేని బాలశౌరి, ఎయిర్ పోర్ట్ అథారిటీ వైస్ చైర్మన్ హెూదాలో ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎయిర్ పోర్ట్‌లోని డొమిస్టిక్ టెర్మినల్ లో ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), ఎంపి వల్లభనేని బాలశౌరి, ఎయిర్ పోర్ట్ డైరెక్టర్ ఎమ్.లక్ష్మీకాంత్ రెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ప్రయాణీలకు బోర్డింగ్ పాస్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ రెండు నెలల క్రితం ఎయిరిండియా సంస్థ ముంబైకి విమాన సర్వీసు ప్రారంభించగా, ఇప్పుడు ఇండిగో సంస్థ వారు ముంబై విమాన సర్వీస్ ను అందుబాటులోకి తీసుకురావటం ఎంతో ఆనందంగా వుందన్నారు. అలాగే సెప్టెంబర్ 14వ తేదీ నుంచి విజయవాడ- ఢిల్లీకి ఇండిగో కి చెందిన విమాన సర్వీస్ ప్రారంభం కానున్నట్లు చెప్పారు. గన్నవరం విమానాశ్రయంలో కార్గో టెర్మినల్ ను అభివద్ధి చేసే విధంగా కషి చేస్తున్నట్లు తెలిపారు.

రికార్డులు పరిశీలిస్తున్న ఎంఎల్ఎ

రోగులకు మెరుగైన సేవలందించాలి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-గన్నవరం : ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు వైద్యుల్ని ఆదేశించారు. శనివారం గన్నవరం సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఆయన వైద్యశాల భవనాలను పరిశీలించి, ఇక్కడ అందుతున్న వైద్య సేవలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. రోగులకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించాలని ఒకవేళ కాని పరిస్థితిలో ఇక్కడ రక్తం తీసుకుని విజయవాడ వైద్యశాలలో పరీక్షలు చేయించి రోగులకు రిపోర్ట్ లు అందజేయాలని ఎంఎల్ఎ ఆదేశించారు. ఇక్కడి సమస్యలు పరిష్కారానికి కషి చేస్తానని హామీ ఇచ్చిన ఆయన ఈ ఆసుపత్రిని వంద పడకల వైద్యశాలగా అప్ గ్రేడ్ చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని వైద్యులు కోరారు. భవనాల మరమ్మతులు ఇతరత్రా వైద్య పరికరాల కోసం తక్షణమే ప్రతిపాదనలు పెట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దయాల రాజేశ్వరవు, దొంతు చిన్న, పడమట రంగారావు, పాలడుగు నాని, కొమ్మరాజు సుధీర్, మద్దినేని వెంకటేశ్వరవు తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ కాలేజ్ ఆఫ్ వెటర్నరీ సైన్స్ యూనివర్సిటీలో ఆకస్మిక తనిఖీ

గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం కు ఎదురుగా నేషనల్ హై వే కు పక్కనే ఉన్న ఎన్టీఆర్ కాలేజ్ ఆఫ్ వెటర్నరీ సైన్స్ యూనివర్సిటీ కి సంబంధించిన ప్రహరీ గోడ కు మరమ్మతులు చేయకపోవటం, యూనివర్సిటీ ప్రధాన ద్వారం వద్ద సుందరీకరణ సరిగా లేకపోవటంపై గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు అసహనం వ్యక్తం చేశారు. శనివారం ఆయన యునివర్సిటీనీ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు ఎంతో మంది ప్రముఖులు అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకునేందుకు ఈ యూనివర్సిటీ మీదుగానే ప్రయాణం చేయాల్సి ఉంటుందని, అలాంటి యూనివర్సిటీ ప్రహరీ గోడ కు మరమ్మత్తులు లేకపోవడం, యునివర్సిటీ ప్రాంగణంలో సుందరీకరణ లేకపోవటం సరైనది కాదన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి తన పరిది వరకు పూర్తి సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ విషయం పై త్వరలో జిల్లా కలెక్టర్ తో చర్చలు జరుపుతామని స్పష్టం చేశారు.

గుర్రం లక్ష్మికి సన్మానం

ప్రజాశక్తి చల్లపల్లి : ఇటీవల మచిలీపట్నంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ చేతులమీదుగా ప్రశంసాపత్రం పొందిన లక్ష్మీపురం -1 అగ్రికల్చరల్ అసిస్టెంట్ గుర్రం లక్ష్మిని సచివాలయ అధికారులు శనివారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారులు బెల్లంకొండ గోపి కష్ణ, ముదునూరి అమలేశ్వర రావు, ఉద్యోగులు నర్రా లోకేష్, చెక్కా నాగరాజు, మస్తాన్ గోరి, కల్లేపల్లి అంకినీడు ప్రసాద్, రేపల్లె కిరణ్మయి, గొరిపర్తి కరుణ తదితరులు పాల్గొన్నారు.

వికసిత్ ఆంధ్రప్రదేశ్ లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలి : కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : కృష్ణాజిల్లాకు సంబం ధించి "2047 నాటికి వికసిత్ ఆంధ్ర ప్రదేశ్" భవిష్య ప్రణాళిక (విజన్ డాక్యుమెంట్) సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లా అధికారులను ఆదేశించారు. 2047 నాటికి వికసిత్ ఆంధ్ర ప్రదేశ్" భవిష్య ప్రణాళిక సిద్ధం చేయడానికి శనివారం కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులకు కార్యశాల నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కార్యశాలలో పాల్గొని మాట్లాడుతూ '2047 నాటికి వికసిత్ ఆంధ్రప్రదేశ్" కింద రాష్ట్ర సమగ్ర అభివద్ధికి ప్రభుత్వం రోడ్ మ్యాప్‌ను సిద్ధం చేస్తోందన్నారు. ఈ దిశగా ఆంధ్రప్రదేశ్ ఏటా 15 శాతం వద్ధిని సాధించే లక్ష్యంతో రాష్ట్రానికి సంబంధించిన ముసాయిదా విజన్ డాక్యుమెంట్ ఖరారు దశలో ఉందన్నారు. వద్ధి రేటు లక్ష్యాలు సాధించడానికి జిల్లా/మండల స్థాయిలో ఆర్థిక మరియు సామాజిక ప్రణాళికలు అవసరమన్నారు. దీని కోసం రాబోయే 5 సంవత్సరాలకు (2024-29) బలాలు, సంభావ్య ప్రాంతాలు, వద్ధి ఇంజిన్‌లు, అభివద్ధి చెందుతున్న రంగాలను స్పష్టంగా గుర్తిస్తూ ఒక దక్కోణ జిల్లాప్రణాళికను కలిగి ఉండాలన్నారు. తొలుత సిపిఓ జి. గణేష్ కష్ణ, డ్వామా పిడి జీవి సూర్యనారాయణ వికసిత్ ఆంధ్ర ప్రదేశ్ డాక్యుమెంట్ సిద్ధం చేయడంలో విధి విధానాలు, నమూనా టెంప్లెట్స్ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈవో ఆనంద్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి ఎస్ వి.నాగేశ్వర్ నాయక్ ,డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ జి గీతాబాయి, డీఎస్ఓ వి పార్వతి, మున్సిపల్ కమిషనర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు .

పాఠశాలకు వాటర్ ట్యాంక్ వితరణ

మొక్కలు నాటుతున్న దృశ్యం

ప్రజాశక్తి-పెదపారుపూడి : మండలంలోని యలమర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ ఇటీవల రిటైర్మెంట్ అయిన సూరపనేని లక్ష్మీ కుమారి సేవ దాతత్వంతో విద్యార్థులకు మంచినీటి సరఫరా నిమిత్తం 1000 లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంక్, పర్యావరణ పరిరక్షణ నిమిత్తం పాఠశాలకు ఏడు వేల రూపాయలు విలువ చేసే మొక్కలను ఉచితంగా అందజేశారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రావెళ్ల వరుణ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అదే విధంగా ఆ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ పీఎస్‌గా పని చేస్తూ ఇటీవల వేరే పాఠశాలకు బదిలీపై వెళ్లిన బెజవాడ నాగమల్లేశ్వరరావు పాఠశాలకు సేవా దక్పథంతో రూ.14,000లు విలువగల మైక్ సెట్ అందజేశారన్నారు. ఈ సందర్భంగా వీరిరువురిని హెచ్‌ఎం, ఉపాధ్యాయులు అభినదించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి పద్మావతి, ఎస్ కరుణకుమార్, పి.సత్యనారాయణ, వి సాంబశివరావు పాల్గొన్నారు.

రింగ్‌రోడ్డు నిర్మాణానికి సహకరించాలి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : ఔటర్ రింగ్ రోడ్డు మండలంలోని బొడ్డపాడు, చిన్నపులిపాక, నార్త్ వల్లూరు, సౌత్ వల్లూరు, వల్లూరు పాలెం గ్రామాల మీదగా వెళుతున్న నేపథ్యంలో రెవెన్యూ అధికారులు శనివారం బొడ్డపాడు గ్రామంలో స్థల సమీకరణకు రైతులతో ముఖాముఖి కార్యక్రమం ఏర్పాటు చేశారు. పామర్రు నియోజకవర్గ ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. రైతులకు మేలు చేసే ప్రభుత్వం కోటమే ప్రభుత్వం ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేయడం వల్ల మండలంలోని అనేక ప్రాంతాలు అభివద్ధి చెందుతాయని ఆయన అన్నారు. ఈ రింగ్ రోడ్డు నిర్మాణానికి రైతులు తమ వంతు కషి అందించాలని కోరారు. భూములు ఇచ్చినందుకు రైతులకు ప్రభుత్వం మద్దతు ధర ఇస్తుందని, రాష్ట్రాన్ని అభివద్ధి పథంలో నడిపించడానికి మండలంలోని ప్రజలు భాగస్వాములు కోరారు. రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ రాజు మాట్లాడుతూ ప్రభుత్వం మద్దతు ధర చెల్లించి రైతుల నుంచి భూములను తీసుకుంటుందన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణంలో లాజిస్టిక్ పార్కు ఏర్పాటు కోసం 80 ఎకరాల భూమిని సేకరించాలని సిఆర్‌డిఏ కమిషనర్ సూచించారని, అందులో భాగంగా బొడ్డపాడు, వల్లూరు పాలెం గ్రామాల్లోని రైతులతో మాట్లాడి కొంత భూమిని సేకరించినట్లు తహసీల్దార్ కుసుమకుమారి తెలిపారు. సర్పంచ్ మూడే శివశంకర్, మాజీ సర్పంచి నిమ్మగడ్డ సీతారాంబాబు, మండల టిడిపి అధ్యక్షుడు వీరపనేని శివరాం ప్రసాద్, వివిధ గ్రామాల్లోనే రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ వర్ల కుమార్ రాజా

పదోన్నతులు పొందిన వారితో ఉప్పాల హారిక

పలువురికి సీనియర్ సహాయకులుగా ఉద్యోగోన్నతి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ప్రభుత్వ ఉద్యోగులకు పదోన్నతులు మరింత బాధ్యత పెంచుతాయని జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఉప్పాల హారిక పేర్కొన్నారు. జిల్లాపరిషత్ యాజమాన్య పరిధిలో వివిధ కార్యాలయాలలో జూనియర్ సహాయకులుగా విధులు నిర్వర్తిస్తున్న 11 మందికి సీనియర్ సహాయకులుగా పదోన్నతులు కల్పిస్తూ శనివారం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారికా ఉత్తర్వులు అందజేశారు. అన్ని కేడర్లలో ఎప్పటిక ప్పుడు పదోన్నతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పదో న్నతి పొందిన ఉద్యోగులు చైర్పర్సన్‌ను ఘనంగా సత్కరిం చారు .ఈ కార్యక్ర మంలో ముఖ్యకార్యనిర్వహణాధికారి డాక్టర్ శ్రీ ఆనంద్ కుమార్, పరిపాలనాధికారి గుంజా మాధవరావులు పాల్గొన్నారు.

పూడికతీత పనులు పరిశీలన

ప్రజాశక్తి-పెడన : పూడికతీత పనులు వెంటనే పూర్తిచేసి వరద నీరు ప్రవాహం సజావుగా సాగేలా చూడాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశించారు. శనివారం పెడన మండలంలోని లజ్జబండ మురికి కాలువలో 7 కోట్ల రూపాయల వ్యయంతో జరుగుతున్న పూడిక తీత పనులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. కొంకిపూడి లోని లజ్జబండ మురికి కాలువ 15 వ కిలోమీటర్ల వద్ద పంటు మీద ప్రొక్లైనరుతో జరుగుతున్న పూడికతీత పనులను ఆయన పరిశీలించారు. రేఖా చిత్రం పరిశీలించి లజ్జబండ మురికి కాలువలో పూడిక తీత పనుల వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నందమూరు లోని లజ్జబండ మురికి కాలువ 7 వ కిలోమీటర్ వద్ద ఇదివరకే జరిగిన పూడిక తీత పనులను కలెక్టర్ పరిశీలించారు. కాలువ గట్టు పైన వేసిన పూడికను పర్యవేక్షించారు. డ్రైనేజీ ఈ ఈ విజయలక్ష్మి, డిఈఈ మురళి పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వరస్వామి సేవలో మాజీ న్యాయమూర్తి

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ వల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని మాజీ న్యాయమూర్తి ఏవి.రవీంద్రబాబు శనివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ అధి కారులు, ఆలయ పండితులు, అర్చక స్వాములు ఘన స్వాగతం పలికారు. ఆలయ ఆవరణలో గల నాగపుట్టలో పాలుపోసి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం స్వామి వారిని దర్శించుకోగా ఆలయ అర్చకులు వారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. జస్టిస్ ఎ వి రవీంద్రబాబుని ఆలయ సూపరిండెంట్ బొప్పన సత్యనారాయణ, ఆలయ సిబ్బంది, వేద పండితులు ఆలయ మర్యాదలతో సత్కరించి ప్రసాదాలను అందించారు.

వివరాలు వెల్లడిస్తున్న వైద్యులు

12 ఏళ్ల బాలుడికి ఎఐఐలో అత్యాధునిక చికిత్స

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : పన్నెండు సంవత్సరాల బాలునికి ఎక్స్‌పెండబుల్ కస్టమ్ మేడ్ మెగా ప్రొస్థెసిస్‌ని ఉపయోగించి విజయవంతంగా లైఫ్ సేవింగ్ సర్జరీని విజయవంతంగా నిర్వహించినట్లు అమెరికన్ ఆంకాలజీ ఇనిస్టిట్యూట్ (ఎఒఐ) వైద్యులు డాక్టర్ ఇషాంత్ అయినపూడి తెలిపారు. ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటుచేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. బాలుడు తొడ ఎముక దిగువ భాగంలో మోకాలి దగ్గర అస్టియోసార్కోమాతో బాధపడుతున్నాడన్నారు. ఆస్టియోసార్కోమా అనేది ఒక రకమైన ఎముక క్యాన్సర్ అని ఇది సాధారణంగా ఎముకలను ఏర్పరిచే కణాలలో మొదలవుతుందన్నారు. తమ వద్దకు రాగానే వైద్యులు పరీక్షించి కేసును పరిశీలించి చికిత్సను అందించినట్లు తెలిపారు. లింబ్ సాల్వేజ్ సర్జరీ చేసి అవయవాన్ని రక్షించినట్లు తెలిపారు. ప్రస్తుతం బాలుడు పూర్తిగా ఆరోగ్యంగా ఉన్నాడని అత్యంత క్లిష్టతరంగా గుర్తించి చికిత్స అందించినట్లు తెలిపారు. అమెరికన్ ఆంకాలజీ సెంటర్‌లోని పూర్తిస్థాయిలో నిష్ణాతులైన వైద్య సిబ్బంది వల్లనే మంచి విజయాలు సాధించినట్లు తెలిపారు. క్యాన్సర్‌కు చికిత్స అందించడంలో అమెరికన్ ఆంకాలజీ ఇనిస్టిట్యూట్ అత్యున్నతస్థాయి వైద్య ప్రమాణాలను పాటిస్తూ చక్కటి వైద్యం అందిస్తుందని తెలిపారు.

నేడు మెగా లోన్ మేళా

25 బ్యాంకుల ప్రతినిధులతో నిర్వహణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ మిడ్‌టౌన్ ఆధ్వర్యంలో ఆదివారం వివంత హోటల్‌లో మెగా లోన్‌మేళా నిర్వహించినట్లు క్లబ్ అధ్యక్షులు గుడిపాటి కిషోర్ తెలిపారు. లోన్ల విషయంలో ప్రజలకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ మేళా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. విజయవాడ నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. బందర్ రోడ్‌లోని ఒక హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మెగా లోన్‌మేళాకు సంబంధించిన పోస్టరును నిర్వాహకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ విజయవాడ అధ్యక్షులు గుడిపాటి కిషోర్, లోన్ మేళా ప్రోగ్రాం చైర్మన్ సతీష్ కుమార్ మాట్లాడుతూ రోటరీ క్లబ్ ప్రపంచ వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ సమాజాభివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. సామాన్య ప్రజలు లోన్ల విషయంలో బ్యాంకుల చుట్టూ తిరిగి ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో వారికి లోన్ల పట్ల అవగాహన కల్పించాలని ఉద్దేశంతో మెగా లోన్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 18వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు బందర్ రోడ్ లోని హోటల్ వివంతలో లోన్‌మేళా జరగనున్నట్లు వారు వివరించారు. 25 బ్యాంకులకు సంబంధించిన ప్రతినిధులు లోన్ మేళాలో పాల్గొంటారని చెప్పారు. హౌసింగ్ బిజినెస్ మార్టిగేజ్ లోన్స్ మిషనరీ లోన్స్ ఎడ్యుకేషనల్ లోన్స్ ఎంఎస్ఎమ్ఇ లోన్స్‌కు సంబంధించిన వివరాలను లోన్‌మేళాలో ప్రజలు తెలుసుకోగలరని వారు తెలిపారు. మెగా లోన్‌మేళాను నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. విలేకరుల సమావేశంలో రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ మిట్టం ప్రతినిధులు సుందర్ రెడ్డి బత్తుల త్రినాథ్ నండూరి తదితరులు పాల్గొన్నారు.

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

పారిశుధ్య కార్మికుల గోడు పట్టదా ?

వీక్షణం

నగరపాలక సంస్థ పరిధిలో ఎక్కడ సమస్యలు అక్కడే దర్శనమిస్తున్నాయి. తమ ఆరోగ్యాలను సైతం ఫణంగా పెట్టి, నగర ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుతూ... మురుగుకూపంలో కష్టించి పని చేస్తున్న పారిశుధ్య కార్మికులకు నెల గడిచి 20వ తేదీ వస్తున్నా నేటికీ వేతనాలు అందలేదు. విఎంసి పరిధిలో పని చేస్తున్న సుమారు నాలుగు వేల మంది ఆప్కాస్ పారిశుధ్య కార్మికులకు జులై నెల వేతనం రాలేదు. దీని కోసం కార్మికులు, ఎపి మునిసిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) నేతలు పలుసార్లు అధికారులను కలిసినా, చివరకు వన్‌టౌన్ లాంటి ఏరియాలో ఆందోళనలు చేసినా ఫలితం లేదు. ఆయాశాఖల్లో పని చేస్తున్న ఉన్నత స్థాయి అధికారులు, ఉద్యోగులకు 1వ తేదీనే వేతనం వేసిన ప్రభుత్వం, చాలీచాలనీ వేతనాలు, చెత్త, వ్యర్థాలు, దుర్వాసన, మురుగు మధ్యలోనే వారి ఆరోగ్యాలు దెబ్బతింటున్నా.. రోజంతా పనిచేస్తున్న కార్మికుల మొర ఆలకించే పరిస్థితి అటుప్రభుత్వం, ఇటు విఎంసి పాలకవర్గం, అధికారుల్లో లేకుండా పోయింది. మరో విచిత్రకరమైన పరిస్థితి ఏమిటంటే... గత ఫిబ్రవరి హెల్త్ అలవెన్స్ (ఒక్కొక్కరికి రూ.ఆరు వేలు) నేటికీ రాలేదు. పెరిగిన ధరలు, చాలీ చాలనీ వేతనాలు... అవి కూడా సకాలంలో రాక అప్పులు చేసి, కుటుంబాలు గడుపుకోవాల్సి వస్తోందని, అయినా ప్రజాప్రతినిధులు, అధికారుల్లో కార్మికుల పట్ల కనికరం లేదని వారు వాపోవాల్సి వస్తోంది. ఆటోలు, రిక్షా, బస్సులకు ఛార్జీలు పెట్టుకొని తెల్లవారుజామునే పనికి రాక తప్పదు. ఐదు, పది నిమిషాలు ఆలస్యమైనా కొందరు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు నిబంధనలు అంటూ మస్టర్ వేయని వైనం నెలకొంటుంది. జోరున వర్షం కురుస్తున్నా... డ్రైయినేజీలను క్లీనింగ్ చేయాల్సి వస్తోందని, రెయిన్ కోట్‌లు కూడా విఎంసి ఇవ్వడం లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బొచ్చులు దగ్గర నుంచి చీపుర్లు, పారలు, ఇతర పరికరాలు అరకొరగానే ఉంటాయని కార్మికుల నుంచి వ్యక్తం అవుతుంది. మరీ ముఖ్యంగా వీధులన్నీ దుర్గంధంగా, దోమలు, ఈగలు విజృంభిస్తూ, వ్యాధులు ప్రభలేలా ఉన్నా, మురికివాడలు, డ్రైయినేజీల పక్కన, మురుగు కూపాలు, పేదల నివాసాల వద్ద ఒక్క బొచ్చ బ్లీచింగ్ చల్లే పరిస్థితి లేదని స్వయంగా ఆయా డివిజన్లలోని కార్మికులు వారి అనుభవాలను వ్యక్తం చేస్తున్నారు. పారిశుధ్య కార్మికులతో పాటు మంచినీటి సరఫరా వ్యవస్థలో పని చేసే కార్మికుల (వాటర్ వర్క్స్) కొరత ఏళ్ల తరబడి వెంటాడుతూనే ఉంది. దీనివల్ల వర్షాకాలంలో డ్రైయినేజీల పక్కన, వర్షపు నీటిలో మునిగిపోయి మంచినీటి పైప్‌లు లీకేజీలయినా వాటిని బాగు చేసే పరిస్థితి లేకుండా పోతోందని కృష్ణలంక, రాణిగారితోట, పటమట, సింగ్‌నగర్ తదితర ఏరియాల్లో మంచినీటి పైపుల ద్వారా వస్తున్న మురుగునీటి పరిస్థితే నిదర్శనమని చెప్పక తప్పదు. నూటికి 99 శాతం షిల్టు తొలగించినట్లుగా అధికారులు చెప్తున్నా చెత్త, వ్యర్థాలు, షిల్టు రోజుల తరబడి డ్రెయిన్లలో నిలిచిపోవడంతో వర్షాలకు మరలా డ్రెయిన్లలోకి జారిపోతూ, చేసిన పనులు కూడా వృథాగా, కాంట్రాక్టర్లకు లాభాలు చేకూర్చేలా షిల్టు తొలగింపు ప్రక్రియ తయారయిందని పెద్ద ఎత్తున విమర్శలు లేకపోలేదు. ధ్వంసం అయిన డ్రెయిన్లు, అరకొర షిల్టు తొలగింపుల వల్ల లోతట్టు ప్రాంతాల్లో వర్షపునీరు నిలబడిపోయి నీటి ముంపునకు గురవుతున్నాయి. 15వ ఆర్థిక సంఘానికి సంబంధించిన పనులు నేటికీ జరగడం లేదు. ఏళ్ల తరబడి ఆగిపోయిన పాత బిల్లులు చెల్లిస్తూ... ఈ ఐదారు మాసాల వ్యవధిలో చేసిన వివిధ రకాల వర్క్సుకు సంబంధించిన బిల్లులు రాక, సదరు కాంట్రాక్టర్లు కాళ్లరిగేలా విఎంసి చుట్టూ తిరుగుతూ ప్రతి గ్రీవెన్స్‌లో కమిషనర్‌కు అర్జీలు ఇవ్వడమే వారి పనిగా తయారయింది తప్ప పరిష్కారం లభించడం లేదని కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నేతలు బహాటంగానే వ్యక్తం చేస్తున్నారు. గ్రీవెన్స్‌కు పెద్ద ఎత్తున అర్జీలు వస్తున్నా...వాటిలో ఆర్థిక పరమైన అంశాలకు సంబందించిన అర్జీలకు మోక్షం లభించడం లేదని స్వయంగా పలువురు అర్జీదారులు వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర మాసాలు అయినా నేటికీ...ఒక్క నయాపైసా నిధులు మంజూరు చేయనందున ఎక్కడ అభివృద్ధి పనులు అక్కడే నిలిచిపోయాయి. విఎంసిలో వైసిపి అధికారపక్షం అయినా మారిన రాజకీయాల నేపథ్యంలో వారి పరిస్థితి జీరో అన్నట్లుగా తయారైంది. అధికారంలోకి వచ్చిన మిత్రపక్షాల కూటమి ప్రజాప్రతినిధులు, టిడిపి కార్పొరేటర్లు విఎంసి సమస్యల పరిష్కారం పట్ల అంతగా శ్రద్ధ పెట్టకపోతుండటంతో కార్మికుల దగ్గర నుంచి నగర ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడక తప్పడం లేదు.

- రాజు

పరీక్షలకు ముందు ప్రణాళిక అవసరం

మనస్తత్వవేత్త డాక్టర్ అరుణ

హాజరైన కళాశాల విద్యార్థినులు

ప్రసంగిస్తున్న మనస్తత్వవేత్త అరుణ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పబ్లిక్ పరీక్షలకు ముందు ప్రతి ఒక్క విద్యార్థి ప్రణాళికను రూపొందించుకుని ముందుకు సాగితే సాధించలేనిది లేదని మనస్తత్వవేత్త, పూజా సైకేట్రి, డాక్టర్ బి.అరుణ అన్నారు. కొత్తపేటలోని పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో శనివారం కంప్యూటర్ సైన్స్ విభాగం వారు మహిళ విద్యార్థులకు 'బాలెన్సింగ్ సోషల్ లైఫ్ విత్ స్టడీస్' అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా అరుణ పాల్గొని మాట్లాడదుతూ పరీక్షలకు ముందు షెడ్యూల్ (ప్రణాళిక)ను రూపొందించడం, టాస్క్‌లకు ప్రాధాన్యత ఇవ్వడానికి అసైన్‌మెంట్లను రూపొందించడం ద్వారా ఉత్తమ ఫలితాలను సాధించొచ్చన్నారు. విద్యార్థులు సామాజిక జీవితంతో బ్యాలెన్స్ చేయడం ముఖ్యమన్నారు. ఎందుకంటే ఇది మిమ్మల్ని సంతోషంగా, ఏకాగ్రతగా ఉంచుతుందని తెలిపారు. విద్యార్థులే భవిష్యత్తుకు ఆశాకిరణమన్నారు. సామాజిక సమస్యలపై వారికి అవగాహన కల్పిస్తే వారి నుంచి సరైన పరిష్కారం లభిస్తుందని తెలిపారు. వారి యువ మనస్సులు సమాజ అభివృద్ధికి, ప్రతి ఒక్కరికి సహాయపడే మంచి ఆలోచనలతో ముందుకు రావడానికి సమర్ధవంతంగా ఆలోచించేలా పెంపొందించబడతాయన్నారు. విద్య ఎంత అవసరమో సమాజిక జ్ఞానం కూడా అంతే అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి సిఎ చిట్టా అమర సుధీర్, ట్రెజరర్ కె.రాఘవయ్య, ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.పతాంజలి శాస్త్రి, ఐసిసి కో-ఆర్డినేటర్ డాక్టర్ బి.మనస్విని, ఐసిసి కన్వీనర్ డాక్టర్ ఎ.రమాదేవి, వివిధ వాభాగాల మహిళా అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాలుడిపై కోతి దాడి

ప్రజాశక్తి - విసన్నపేట : విస్సన్నపేటలో కోతుల సంఖ్య రోజు రోజుకీ పెరుగుతుంది. కోతులు నివాసాల్లోకి చొరబడి మనుషుల మీద దాడి చేస్తున్నాయి. విస్సన్నపేట గ్రామంలో కోతులు గుంపులు గుంపులుగా తిరగటం వల్ల ప్రజలు భయాందో ళనకు గురవుతున్నారు. వాడపల్లి సాయి రోహిత్ అనే మూడేళ్ల బాలుడిపై కోతి దాడి చేయడంతో తీవ్ర గాయాలయ్యాయి. బాలుడిని కుటుంబీకులు చికిత్స నిమిత్తం నూజివీడు ఏరియా ఆసుపత్రికి తీసుకువెళ్లారు. పంచాయతీ వారు కోతుల నివారణకు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న ప్రముఖులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దర్శనార్థం రాష్ట్ర దేవాదాయ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, కమిషనర్ ఎస్.సత్యనారాయణ శనివారం ఆలయానికి విచ్చేశారు. రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎం.కిరణ్మయి కుటుంబ సభ్యులతో కలిసి శనివారం ఆలయానికి విచ్చేశారు. ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం వీరికి ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేయగా, ఆలయ కార్యనిర్వాహణాధికారి కె.ఎస్ రామరావు శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు.

హైకోర్టు న్యాయమూర్తి కిరణ్మయి దంపతులకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఆలయ ఇఓ రామారావు

ఉత్సాహభరితంగా టేబుల్ టెన్నిస్ పోటీలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్, దామస్ టేబుల్ టెన్నిస్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ పర్యవేక్షణలో వడ్డేశ్వరంలోని కె.ఎల్.డీమ్డ్ యూనివర్సిటీ ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ టోర్నీ ముగింపు దశకు చేరుకుంది. శనివారం జరిగిన పురుషుల, మహిళల విభాగాల్లో మ్యాచ్‌లు అధ్యంతం ఉత్కంఠ భరితంగా జరిగాయి. పురుషుల విభాగంలో టి.సూర్యతేజ, కుషల్ దాస్ (గీతం యూనివర్సిటీ), మహిళల విభాగంలో ఆర్.కాజల్ సునార్ (ఎస్‌జిటిటిఎ), వి.గుణ సంయుక్త (ఎమ్.ఆర్. ఎస్‌పిటిటిఎ)లు ఫైనల్స్‌కు చేరుకున్నారు. అండర్-17 బాలుర విభాగంలో టి.సంవేద్ (ఫన్ టైమ్స్), పి.జాతిన్ రెడ్డి (డి.టి.టి.ఎ), బాలికల విభాగంలో ఆర్.ఎన్.వి.ఎస్.జి.రేణుక సత్య (ఎమ్ఆర్ఎస్ పిటిటిఎ), పి.హాసిని (ఎన్టీఆర్ఎస్.జి) ఫైనల్స్‌కు అర్హత సాధించారు. ఆదివారంతో టోర్నీ ముగియనుందని టోర్నీ కార్యనిర్వాహక కార్యదర్శి వై.దామోదర్ రెడ్డి తెలిపారు.

నేడు శ్రావణ లక్ష్మి ప్రత్యేక కార్యక్రమం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : జీ తెలుగు ఛానల్‌లో ఈ నెల 18న శ్రావణ లక్ష్మి మెగా ఈవెంట్ ప్రసారం అవుతుందని ఛానల్ ప్రతినిధి కె.కుమార్ తెలిపారు. నగరంలోని ఛానల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ప్రేక్షకులకు వినోదాన్ని అందించాలనే ఉద్దేశంతో ఈ ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 18వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు ప్రసారమవుతుందని అన్నారు.